స్థాపితము 1925 రిజిస్టరు నెం. A—97

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 24 : : హైదరాబాద్, బుధవారం 25-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101323

భారతదేశంలో నేలలపటుత్వ పరిశోధనలు

న్యూఢిల్లీ, జనవరి 24: ఎక్కువ అంతస్థులగల భవనాలూ, ప్రత్యేకమైన వాస్తుశిల్పంగల భవనాలూ ఇప్పుడు నిర్మించబడవలసి ఉన్నందున పునాదులకు సంబంధించిన ఇంజినీరింగ్ శాస్త్రానికి అత్యధిక ప్రాముఖ్యం ఉందని కేంద్రనిర్మాణ, గృహనిర్మాణ, సరఫరా శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేలల పటుత్వ పరిశోధనను గురించిన గోష్ఠిని ప్రారంభిస్తూ చెప్పారు.

నేలల పటుత్వాన్ని గురించి తగు శ్రద్ధ లేకపోతే, డిజైనులు తయారు చేయడంలో నేమి, నిర్మాణంలో నేమి అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందనీ, పునాదులు వేయడానికి ఎక్కువఖర్చు అవుతున్నందున నేలలపటుత్వాన్ని తెలుసుకుని ఆఖర్చును తగ్గించగలిగితే చాలా సొమ్ము ఆదా అవుతుందనీ శ్రీ రెడ్డి అన్నారు.

తూటిగుంట లాంచి ప్రమాదం

హైదరాబాద్, జనవరి 24: పశ్చిమ గోదావరిజిల్లా తూటిగుంట సమీపంలో 1960 జూలై 30వ తేదీన జరిగిన మోటారు లాంచి ప్రమాదంలో మరణించిన వ్యక్తుల ఆశ్రితులకు అప్పులయిన వారికి సహాయంగా గ్రాంటులు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ప్రమాదంలో చనిపోయినవదకొండుగురు వ్యక్తులశ్రితులకూ, ప్రమాదంలో చిక్కుకొని బ్రతికి బయటబడ్డ మరో వ్యక్తికి గ్రాంటులు ఇవ్వడానికి ప్రభుత్వం రు. 2,600ల మొత్తం మంజూరు చేసింది. ప్రమాదానికి గురై నీటిలో మునిగిపోతున్న నలుగురు వ్యక్తులను కాపాడటంలో ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు పశ్చిమ గోదావరి జిల్లాకుచెందిన ఐదుగురువ్యక్తులకు ఒక్కొక్కరికి రు. 50ల చొప్పున రొక్కం గ్రాంటు చెల్లింపబడుతుంది.

'ప్రధాని పదవి నుండి వైదొలగే ఉద్దేశ్యంలేదు'

21 వ తేదీన ఎలిజబెత్ రాణి, ఆమె భర్త ఢిల్లీకి వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ప్రధాని నెహ్రూ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఈమధ్య వ్యాపించినవదంతులపై శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, జనవరి 24

సమీప భవిష్యత్తులో తాము ప్రధాని పదవి నుండి వైదొలగదలవడంలేదని ప్రస్తుతం అట్టి ఆలోచన తమకు లేదని ప్రధాని నెహ్రూ నేడొక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.

డైలీ హెరాల్డు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూ సందర్భంగా బయలుదేరిన వదంతులపై ప్రధాని ఒక ప్రకటనచేస్తూ పై విధంగా తెలిపారు. ఈ పత్రిక ప్రతినిధితో భవిష్యత్తుగూర్చి కొన్ని మాటలు ప్రస్తావన వళాత్తు అని ఉన్నప్పటికి అవి ఎట్టి దురభిప్రాయాల కలిగించవలసినవి కావని ప్రస్తుతానికి రిపైరయ్యే ఆలోచన తమకులేదని సమీప భవిష్యత్తులో తాము ప్రధాని పదవినుండి వైదొలగబోవడంలేదని స్పష్టంచేశారు. ప్రధాని బాధ్యత నుండి తప్పుకొన్న ఇతర కార్యక్రమాల చేపట్టగలమని అట్టి ఆలోచన అప్పుడప్పుడు కలుగుతూ ఉంటుందని ఆ పత్రికా ప్రతినిధితో అన్నమాట నిజమేనని ప్రస్తుతానికి అట్టి ఆలోచన ఏదీ లేదన్నారు. ఈ విషయం తమ సహచరులతోగాని పార్టీ సభ్యులతోగాని ప్రస్తావించ లేదన్నారు.

ఫిబ్రవరి 18న విమాన టపా స్వర్ణోత్సవం

తంతి తపాలాశాఖచే రెండు ప్రత్యేక తపాలా బిళ్ళలు

న్యూఢిల్లీ, జన 24

తంతి తపాలాశాఖ 1961 ఫిబ్రవరి 18 వ తేదీన విమాన టపా స్వర్ణోత్సవాలను జరుపుతోంది.

మొదటిసారిగా టపాలు అధికారికముగా విమానాల ద్వారా 1911 ఫిబ్రవరి 18 వ తేదీన అలహాబాద్ నుంచి నైనీవరకూ రవాణాచేయబడినాయి. ఫ్రెంచి వైమానికుడు ఎమ్. పికెట్ హాంబర్ బెప్లేనులో ఆటపాను తీసుకువెళ్ళారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తంతితపాలాశాఖ ఆనాడు 15 నయాపైసాల, ఒక రూపాయి విలువైన రెండు ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీ చేస్తుంది. 1911 లో వాడిన విమానము నమూనా, బోయింగు 707 నమూనా వాటిపై ఉంటాయి. రెండురంగులలో ఈ తపాలా బిళ్ళలను ముద్రిస్తారు.

ఎగ్ టేరియన్లు!

హైదరాబాద్, జన 24

ఎక్కువ శ్రమలేకుండా అభివృద్ధి చేసుకొనగల పరిశ్రమ కోళ్ళ పెంపకమని కేంద్రవ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఇక్కడ తెలిపారు. వర్షపు అవసరం లేకుండా ఫలితాన్ని యిచ్చే చెట్టులాంటివి కోళ్ళని, మాంసం తినకుండా గుడ్లను తినేవారిని ఎగ్ టేరియన్స్ అని అనవచ్చునని చమత్కరించారు.

హామర్షెల్డు అభ్యర్థన

న్యూఢిల్లీ, జన 24

సమితి కార్యదర్శి హామర్ షెల్డు కాంగోకు ఒక సైనిక పటాలాన్ని పంపవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరాడని అయితే భారతప్రభుత్వము ఈతోక్కెను మన్నించే స్థితిలో లేదని తెలుస్తున్నది.

మైసూరు అడవుల్లో పట్టుకున్న ఏనుగులు

మైసూర్, జనవరి 24

కాకన్‌కోటి అడవిలో గత డిసెంబర్‌లో పట్టుబడిన ఏనుగులలో 26 ఏనుగులు హ్రాజు చేయబడినవి. వీని వల్ల ప్రభుత్వానికి లక్ష రూపాయలు లభించాయి. ఈ అడవుల్లో 60 ఏనుగులు పట్టుకోబడినవి. ఇందు 14 మచ్చిక చేయడానికి పంపబడినవి. మూడు పిల్ల ఏనుగులు మైసూర్ జూలో చేర్చబడినవి.

సిక్కిం మహారాజా సంప్రదింపులు

కొత్తఢిల్లీ, జనవరి 24

సిక్కిం మహారాజా తాషిదాజేమ్యాల్ నేడు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌ను, ప్రధాని నెహ్రూను కలసి సంప్రదించారు. వీరు ఈ ఇద్దరితో జరిపిన సంప్రదింపుల్లో సిక్కిం రక్షణ విషయముగూడా ప్రస్తావనకువచ్చినటుల తలంచబడుచున్నది.

పునర్నిర్మాణం స్వాతంత్ర్య సాధనకన్న కష్టం

కవులు ప్రజల్ని అందుకు ఉన్ముఖుల్ని చేయాలని డా॥ కేస్కార్ ప్రసంగం

కొత్తఢిల్లీ, జనవరి 24

భారత రాజధానిలో గత రాత్రి కవిసమ్మేళనంతో రిపబ్లిక్ ది నోత్సవాలు ప్రారంభమయ్యాయి.

ఎర్రకోటలో యేర్పాటు చేయబడ్డ యీ కవిసమ్మేళనాన్ని కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ పదివేలమంది ప్రేక్షకుల సమక్షములో ప్రారంభిస్తూ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పడ్డ శ్రమ అంతా ఒక యెత్తు దేశ పునర్నిర్మాణ కార్యక్రమానికి తీసుకోవలసిన శ్రద్ధాసక్తులు మరొక ఎత్తు అన్నారు. పూర్వము పడ్డ శ్రమకు అదనము మరో వందరెట్లు శ్రమించడానికి కవులు తమ రచనలద్వారా ప్రజలలో నిర్మాణాత్మకమైన మేధస్సు ఉత్సాహము, పనియందు ఆసక్తి మొదలైనవి మొలకెత్తేట్లు చేయాలని విజ్ఞప్తిచేశారు వారే ఈకృషి చేయడానికి అర్హులని ఆయన అన్నారు.

ప్రముఖ హిందీకవి శ్రీశాంకుమార్ వర్మ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు. ఈసదస్సులో కవయిత్రులతో సహా 35మంది కవులు (దేశములో వివిధ ప్రాంతాలకు చెందినవారు) పాల్గొన్నారు. ఈసదస్సు ఢిల్లీప్రదేశ్ హిందీ సాహిత్య సమ్మేళన్ ఆధ్వర్యాన జరిగింది. దీనిలో పాల్గొన్న కవులలో శ్రీ సుమిత్రానందన్‌పంత్, శ్రీ హరి హరిహన్సిరాయ్ బచ్చన్, శ్రీ భగ్వతీచరణ్ వర్మ శ్రీ గోపాల్ ప్రసాద్ వ్యాస్, శ్రీనిరాజ్, శ్రీకాశాహత్రాన ప్రభృతులు స్వీయ కవితాగానం చేశారు.

కాంగో సర్వసేనానిగా మొబుటు నియామకం

లియోపాల్డువిల్లి, జనవరి 24

కాంగో సైనికాధిపతి కర్నల్ జోసెఫ్ మొబుటు మేజర్ జనరల్ హోదాకు పెంచబడి కాంగోసాయుధ బలాలన్నింటిపై సర్వసేనానిగా నియమించబడినట్లు ప్రెసిడెంట్ కాసవుబు నిన్న ప్రకటించాడు. కొకోలోసైనిక శిబిరంలో యీసందర్భంగా ఒక సమావేశం జరిగింది.

ఐక్యరాజ్యసమితి సైనిక సలహాదారు శ్రీ ఇంద్రజిత్‌రిక్యే కార్యాలయంనుండి ఒక రహస్య పత్రాన్ని దొంగిలిస్తుండగా ఒక పాశ్చాత్యరాయభార కార్యాలయోద్యోగిని పట్టుకున్నట్లు ఇక్కడఅధికారపూర్వకంగా ప్రకటించబడింది.

యు. పి. ఎగువ సభకు శ్రీసి.బి.గుప్తనామినేషన్

లక్నో, జనవరి 24

యు.పి. ముఖ్యమంత్రి శ్రీచంద్రభాను గుప్తను ఎగువ సభ సభ్యుడుగా యు. పి. గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు నామినేట్ చేశారు. డా॥ బి. బి. భారియా రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీకి యీనామినేషన్ జరిగింది. తాను ఎగువసభకుగుప్తనామినేట్ అయినప్పటికీ కూడా శ్రీ సి.బి. గుప్త ఏదో ఉపఎన్నికలో శాసనసభకు పోటీ చేస్తారని ఆయన సన్నిహిత వర్గాలవల్ల తెలుస్తున్నది.

ములుగు మంచినీటి సప్లయి పథకం

(మా విలేఖరి)

మానుకోట, జనవరి 24

మానుకోట రిసెర్వాయిర్ ఇన్ క్రిందగల తాలూకా కేంద్రం ములుగులో మంచినీటి సప్లయి పథకం కోసమై మూడోప్రణాళికలోరు. 2లక్షలుకేటాయించబడినట్లు తెలుస్తున్నది.

అమెరికా జెట్ బాంబర్ బి. 52 విమాన ప్రమాదం

8 మంది మరణం

గోల్డ్సుబరో (నార్తుకరోలినా), జన 24

ఒక అమెరికన్ జెట్ బాంబర్ (విమానం) "బి- 52" నేడు ఉదయం అమెరికన్ ఆటంబాంబులను తీసుకపోతుండగా దక్షిణకరోలినాలోని గోల్డ్సుబరో నగర సమీపంలో ప్రమాదానికి గురై కూలిపోయింది.

ఈ ప్రమాదం కారణాన విమానంలో ఉన్న సిబ్బంది 8 మంది మృతి చెందారు, ప్రమాద కారణం తెలియదు.

ఈ ప్రమాదానికి గురిఅయిన విమానం యు. ఎస్. లోని ప్రముఖ విమానాల సంస్థకు చెందినది. గోల్డ్సుబరో పట్టణానికి 12 మైళ్ళ దూరంలో నేలకూలింది. అక్కడకు సమీపంలోని విమాన స్థావర సమాచారశాఖాధికారి చెప్పిన దానినిబట్టి ప్రమాదానికి ముందు విమానం నుంచి యేవిధమైన ధ్వని సూచన వినపడలేదని అకస్మాత్తుగా యిది సంభవించిందన్నారు.

విమానంలో యేలాంటి విధ్వంసక యంత్రం అమర్చబడలేదని పేర్కొనుడు ఆయుధాలు (బాంబులు) వుండటం చేతనేవిమానానికిప్రమాదం జరిగిందని వైమానిక దళాధిపతులు తెలిపారు.

విమానం పట్టి రోడ్డుకు అడ్డంగా పడి మంటలతో పూర్తిగా కాలిపోయిందని తలంచ బడుచున్నది.

నాగ ప్రాంతానికి కొత్త పరిపాలనావ్యవస్థ

రాష్ట్రపతిచే రెగ్యులేషన్ జారీ

కొత్తఢిల్లీ, జన 24

నాగ ప్రాంతంలో కొత్త పరిపాలనా వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్రపతి నాగా ల్యాండ్ రెగ్యులేషన్‌ను నేడు అమలు పరచారు.

ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుండి ఈ నూతన పరిపాలనా వ్యవస్థ అమలులోనికి రాగలదు. ఈ ఉత్తర్వును అనుసరించి 45 గురు సభ్యుల సలహా సంఘము నాగ ప్రాంతాన్ని గూర్చి అస్సాం గవర్నర్‌కు సలహాలు ఇవ్వడానికి ఏర్పరచబడుతుంది. ఈ సలహా సంఘ సమావేశాన్ని ఫిబ్రవరి 15 న అస్సాం గవర్నర్ ప్రారంభిస్తారు. ప్రత్యేక నాగ రాష్ట్రానికి నాందిగా ఈ నూతన వ్యవస్థా నిర్మాణం జరుగుతున్నది.

సాలవాముల గ్రామంలో పోలీసు కాల్పులు

హైదరాబాదు, జనవరి 24

ఈ నెల 21 వ తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకాలోని సాలవాముల గ్రామంలో ఒక మూకాకు చెందిన వ్యక్తి గృహంపై రెండవ మూకా దాడి చేయగా ఈ కాల్పులు సాగినవి. ఈ ఘర్షణను నివారించుటకు పోలీసులు కాల్పులు చేశారు. ఈ కాల్పులవల్ల ఎవరూ మరణించలేదని తెలుస్తున్నది.

నేతాజీకి జోహార్లు

అటువంటి ధీరుడీనాడు దేశప్రజలనుసుశిక్షితుల్ని చేయాల్సిన అవసరంఉందని పలువురి ప్రసంగాలు

హైదరాబాదు, జన 24

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 65వ జయంత్యుత్సవం నిన్న నగరంలో జరుపబడి దేశస్వాతంత్ర్య సాధనకై బోస్ కావించిన నిస్వార్థకృషికి జోహార్లు అర్పించబడ్డాయి.

డా॥ ఎన్. ఎం. జయసూర్య ప్రసంగిస్తూ సుభాష్‌చంద్రబోస్ పుట్టుకతోనే నాయకుడనీ తన జీవితాదర్శ సాధనమే దృష్టిగాగల ఆయనకు రాజీ బేరాలు ప్రమేయమే లేదని దేశ స్వాతంత్ర్యానికై ఆత్మార్పణచేశాడనీ అన్నారు. స్వాతంత్ర్య పథంలో ప్రజల్ని సుశిక్షితుల్ని చేయడానికి యీనాడు నేతాజీవంటి వీరనాయకులు ధీరులు, దేశభక్తులు ఎంతో అవసరమని డా॥ జయసూర్య అన్నారు.

సభకు బాకరలిమిర్జా అధ్యక్షత వహించారు.

హైదరాబాదు బెంగాలీసమితి ఆధ్వర్యాన జరిగిన యీసభలో యింకా పలువురు మాట్లాడుతూ నేతాజీకి జోహార్లర్పించారు.

పాకిస్తాన్ క్రికెట్ టీము

హైదరాబాద్, జనవరి 24

పాకిస్తాన్ క్రికెట్ టీము నేటి రాత్రి బొంబాయి మీదుగా ఇండోర్ వెళ్ళిపోయింది. అక్కడ మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ జట్టుతో ఈ నెల 28, 29, 30లలో ఆట ఆడగలదు.

కలకత్తాలో

నిన్న నేతాజీచంద్రబోస్ జయంత్యుత్సవ సభ కలకత్తాలో భారీ యెత్తున జరిగినప్పుడు ఆయనకుమార్తె అనితాబోస్ కూడా హాజరైంది. ఇకపై తాను భారతదేశ సంక్షేమానికై దోహదపడగలనని కుమారి అనితా యీసమావేశంలో ప్రకటించింది. గత 40 దినాలుగా అనితాబోస్ వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు నేతాజీ పట్లగల గాఢాభిమానాన్ని గ్రహించింది.

నేతాజీ జయంతి దినమైన జనవరి 2 న కేంద్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని యీసమావేశం వారు తీర్మానించారు. సింగపూర్‌లోనియుద్ధవీరుల స్మారకసంస్థవంటిసంస్థ ఇండియాలో కూడా యేర్పాటుచేయాలనికూడా యీసమావేశంకోరింది.

కాంగోలో అంతర్యుద్ధ ప్రజ్వలన ప్రమాదం

లియోపాల్డువిల్లి, జన 24

గుర్తుపట్టరానట్టి విమానం జనరల్ మొబుటు సైన్యాలకు ఆయుధాలు తెచ్చి వేస్తున్నదని యిక్కడి సమితి వర్గాలు తెలుపుతున్నాయి. ఈ ఆయుధాలను బెల్జియం సరఫరాచేస్తున్నదని భావింపబడుతున్నది. మొబుటు, కటాంగారాష్ట్రానికి చెందిన పాంబే లుముంబా అనుకూల బలాల చేతుల్లో చిక్కిన ఓరియంటేల్ కివూ రాష్ట్రాల ఆక్రమించ ప్రయత్నిస్తున్నారు. రెండవవైపు లుముంబా అనుకూల మగు జనరల్ లుండులా సైన్యాలకు ఆఫ్రికా రాజ్యాలు తోడ్పడుతున్నవి. కాంగోలోని సమితి సైన్యము నుండి మొరాకో, ఐక్య అరబ్‌రిపబ్లిక్, గినియాల వెంట ఇండోనీషియా గూడా తన సైన్యాన్ని ఉపసంహరించదలుస్తున్నది. కాంగోలో పెద్దపెట్టున అంతర్యుద్ధానికి సన్నాహాలు జరుగుతున్నవి.

సిర్‌పూర్ కాగజ్‌నగర్‌లో 144 సెక్షన్

హైదరాబాద్, జన 24

ఆదిలాబాద్ జిల్లాలోని సిర్‌పూర్ కాగజ్‌నగర్ యొక్కపారిశ్రామికవాడలో 144 సెక్షన్ అమలుపరచబడినది

ఆంధ్రప్రదేశ్‌లో 20 వేల బావులు

ఆరు మాసాలలోగా త్రివ్వకం పూర్తికాగలదని కేంద్ర ఉపమంత్రి ప్రకటన

హైదరాబాదు, జన 24

ఆంధ్రప్రదేశ్‌లో కాటకానికి గురిఅయ్యే ప్రాంతములందు 20 వేల బావులు ఆరునెలల లోగా త్రవ్వించబడగలవని మైనర్ ఇరిగేషన్ స్కీము క్రింద కేంద్ర వ్యవసాయ మంత్రాంగం ఈ బావుల త్రవ్వకంలో రైతులకు లోడ్డు డు తుందని కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎమ్.వి. కృష్ణప్ప నేడు తెలిపారు.

గత వర్షాకాలంలో మన రాష్ట్రమందు వానలు లేక కాటకానికి గురి అయిన ప్రాంతాల శ్రీ కృష్ణప్ప పర్యటించినప్పుడు నిరుద్యోగులగ్రామీణ కార్మికులచే రు. 1 కోటి వ్యయంతో 12 వేల బావుల త్రవ్వింపచేయుటకు అంగీకరించారు. ప్రతి బావికిగాను కేంద్రం రు. 750 సబ్సిడిగా ఇస్తుంది. బావి నిర్మాణానికి అయ్యే మిగతా రు. 2200 రైతే భరించవలసి ఉంటుంది.

వ్యవసాయపు పనులకై బావులు కావాలని రైతులు కోరుతుండటంచేత త్రవ్వించదలచే బావులసంఖ్య 20వేలకు పెంచబడినది. ఇందువల్ల కేంద్రం మరో రు. 50 వేల ఖర్చుచేయవలసి రాగలదు. వీనిలో 12 వేలు ఆంధ్రప్రాంతంలోను, 8 వేలు తెలంగాణా ప్రాంతంలోను త్రవ్వించబడుతవి. కేంద్రం సబ్సిడి రూపంలో ఇచ్చేడబ్బు రాష్ట్ర ప్రణాళిక పరిధిలో చేర్చబడలేదు. కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలు గొట్టపు బావుల త్రవ్వకానికి సెలక్టు చేయబడినవి. ఈ స్కీము కేంద్ర గొట్టపు బావుల పథకం వారు చేపట్టుతారు.

కోళ్ల పరిశ్రమ

ప్రతిరైతు కోళ్ళ పెంచడం మంచిదని కృష్ణప్ప సలహా ఇచ్చారు. అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఏర్పాటుచేయబడ్డ కోళ్ళ ప్రదర్శనంలో గెలుపొందిన నానికి బహుమతుల నంచిపెడుతూ గ్రామీణప్రాంతాలలో కోళ్ళపరిశ్రమ నిరుద్యోగాన్ని కొంతమేరకు దూరం చేయగలదన్నారు. ప్రతిఇంట కనీసం 15 కోళ్ళు పెంచితే నెలకు రు. 50- 60 సంపాదించవచ్చన్నారు. మూడవ ప్రణాళికలో దేశవ్యాప్తంగా కోళ్ళ పరిశ్రమజ్ఞానులు ఏర్పరచబడుతాయని, కోళ్ళపెంపకానికయి ఒక కేంద్ర శిక్షణా సంస్థను భారతప్రభుత్వంఏర్పరచదలుస్తున్నదని దీనిలో 8 నెలలపాటు ప్రతి రాష్ట్రం నుండి 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడగలదని వీరు స్వంతపరిశ్రమను ఏర్పరచు కోవడానికి వెయ్యిరూపాయలచొప్పున అప్పు ఇవ్వబడగలదని వీరు తెలిపారు. గుడ్లబాడిచేసే ఒక యంత్రాంగార స్థాపనకు గూడా ప్రయత్నం జరుగుతున్నదన్నారు.

అఖిలభారత పశు ప్రదర్శనం

హైదరాబాద్‌లో మార్చిలోనుండి 12 వరకు నేషనల్ లైవ్‌స్టాక్ కమిటీచే అఖిలభారత పశు ప్రదర్శనం ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేయబడుతుంది.

ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప వెల్లడిచేశారు. 2వేల పశువులు, వేయి రకాల కోళ్ళు యీ ప్రదర్శనలో పెట్టబడగలవు. ఆవులు, ఎడ్లు, బర్రెలు, మేకలు, గొర్రెలు వగైరా గూడ ప్రదర్శనలో ఉంచబడుతవి. రు 25వేలమేరకు నగదు బహుమతులు, లక్ష రూపాయల ఖరీదు చేసే వెండి పతకాలు ఇవ్వబడుతవి. ఈ ప్రదర్శనకు రాష్ట్రప్రభుత్వం అవసర ఏర్పాట్లు చేస్తుంది.

ఫతేసింగ్ - నెహ్రూ చర్చలు

ఫిబ్రవరి 8 న ఢిల్లీకి రమ్మని వర్తమానం

అమృతసర్, జనవరి 24

పంజాబ్ మాజీముఖ్యమైన తనతో చర్చించే నిమిత్తం ఫిబ్రవరి 8 వ ఢిల్లీకి రావలసిందిగా ప్రధానినెహ్రూఅకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్‌కు వర్తమానం పంపారు.

సంత్ ఫతేసింగ్ శిరోమణి అకాలీదళ ఉపాధ్యక్షుడు. యీ మధ్య నే ఆయన 29 దినాలు ప్రాయోపవేశం జరిపిన విషయం పాఠకులెరిగినదే.

డ్యూక్ ఆఫ్ ఎడింబరోచే పులివధ

మరో పులిని అతని కోళాధికారి చంపిన తీరు

సాలైమాధోపూర్, జన 24

8 అడుగుల తొమ్మిది అంగుళాల పొడవుగల మొగపులిని నేడు ఇక్కడి అడవిలో డ్యూక్ ఆఫ్ ఎడింబరో వేటాడాడు.

వాద్యగాళ్ళు పులిని డ్యూక్ కూర్చున్న మంచె ముందుకు త్రోలగా అతను దాని ఫాల భాగంలో ఒక కాల్పును వక్షస్థలంపై మరో కాల్పును చేశారు. పులి పెద్దగా అరుస్తూ మెలికలు తిరిగి పడిపోయింది.

మధ్యాహ్న భోజనం తర్వాత కాన్పించిన మరో ఆడుపులిని డ్యూక్ కోళాధికారియర్ అడ్మిరల్ క్రిస్టోఫర్ బోన్‌హామ్‌కార్టర్ వేటాడాడు.

సీలేరు మళ్ళింపు డాం శంకుస్థాపన

మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుచే

విశాఖపట్నం, జన 24

రాష్ట్ర పి డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మొన్న సీలేరు నీటి మళ్ళింపు ఆనకట్టకుశంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపనతో అప్పర్ సీలేరు విద్యుత్ పథకం పని ప్రారంభం కావడానికి అంకురార్పణ జరిగిందని చెప్పవచ్చు.

ఈ ఆనకట్ట ద్వారా సీలేరు నీటిని వాడుక నిమిత్తం మాన్‌ఖండ్ విద్యుత్కేంద్రమునకు 60 మైళ్ళు దిగువకు తీసుకు రావడానికి వీలుగా పథకము గూపొందించబడింది. మొదటి దశలో ఆనకట్టవద్ద 121 యం.డబ్ల్యు. నీరు నిల్వలో వుంటుంది అయినప్పటికీ దాని వల్ల పెద్దగా ఉపయోగమేమి వుండబోదని చెప్పబడుచున్నది.

కెనడీ మంత్రివర్గం వివరాలు

వాషింగ్టన్, జనవరి 24

ప్రెసిడెంటు కెనడీ మంత్రివర్గములోని పదిమంది మంత్రులూ వీరు:

విదేశాంగ మంత్రి: డీన్ రస్క్ (51). ప్రెసిడెంటు ట్రూమన్ హయాంలో విదేశాంగశాఖ అసిస్టంటు సెక్రెటరీ, విదేశ మంత్రిగా నియమించబడేవరకు ఈయన రాకీఫెల్లర్ ఫౌండేషన్ ప్రెసిడెంటు.

రక్షణమంత్రి: రాబర్టు ఎస్. మెక్‌నమారా (44). పారిశ్రామిక వేత్త ఫోర్డు మోటారు కంపెనికి మాజీ ప్రెసిడెంటు.

కోశాగార మంత్రి: సిడ్నీ ఎల్ (51). ఆర్థిక శాస్త్రవేత్త. ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ మంత్రివర్గంలో విదేశాంగ శాఖ అండర్ సెక్రెటరీ.

అటార్నీ జనరల్: రాబర్టు ఎఫ్. కెనడీ (35) ప్రెసిడెంటు కెనడీ తమ్ముడు సెనేటు విచారణ సంఘానికి మాజీ సలహాదారు.

ఆరోగ్య విద్యా సంక్షేమ శాఖల మంత్రి: అబ్రహాం రిబికాఫ్ (50). కనెక్టికట్ రాష్ట్రానికి మాజీగవర్నరు.

దేశీయ మంత్రి: స్టీవర్డు ఎల్. యుదాల్. (40) అరిజోనా రాష్ట్రం నుంచిప్రతినిధులసభలో మాజీప్రతినిధి.

వ్యవసాయ మంత్రి: ఆర్విల్ ఎల్. ఫ్రీమన్ (42) మిన్నెసోటా రాష్ట్రం మాజీ గవర్నరు.

వాణిజ్యమంత్రి: లూల్ హాక్. హోడ్జెస్ (62). ఉత్తర కెరొలైనా రాష్ట్రానికి మాజీ గవర్నరు.

కార్మికమంత్రి: ఆర్థర్ జే. గోల్డుబర్గు (52) యునైటెడ్ స్టీల్ వర్కర్స్ యూనియన్‌కు మాజీ సలహాదారు.

పోస్టుమాస్టర్ జనరల్: జె.ఎడ్వర్డు డే.(46). ప్రుడెన్షియల్ ఇన్స్యూరెన్సు కంపెనికి మాజీ వైస్ ప్రెసిడెంటు.

దర్శించండి

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

ప్రదర్శనము లోనికి స్త్రీలకు మాత్రమే ప్రవేశము

తదుపరి స్త్రీల రోజు 3-2-61

పెండ్లిళ్లకు బెనారెస్ చీరెలు రు. 50/- నుండి రు. 500/- వరకు

శుభ ముహూర్తములకు, బనారసీ, వెంగుబారు, కంచి, పట్టు వస్త్రములకు

N.N CLOTH MERCHANT ESTD. 1914.

నీలకంఠం సర్సిములు

సిల్కు చేసిన బట్టలదుకాణం.

సుల్తాన్‌బజారు, హైదరాబాద్. ఆం.ప్ర. ఫోన్: 4907.

మానవుని పుట్టుపూర్వోత్తరాలగురించి లిఖిత గ్రంథం

పామీర్స్‌లోకనుగొనబడినవైనం

స్టాలినాబాద్, జన 24.

మానవుని పుట్టుపూర్వోత్తరాల గురించి "ఉమియల్-హిటాచ్" అనే ఒక ప్రాచీన లిఖితగ్రంథం అరబిక్ శాస్త్రవిజ్ఞాన పరిషత్తు ఉద్యోగులకు పామీర్స్‌లో లభించింది. ఇది ఎప్పుడు ఎవరు వ్రాశారో తెలీదు.

పామీర్ నివాసులకూ, చిత్రాల్ నివాసులకు (భారతదేశం) ఒకప్పుడు యీగ్రంథం సుపరిచితమైనదే. కాని యింతవరకూ పండితుల కాగ్రంథం లభ్యంకాలేదు. ఇస్మయిలైట్ తెగ వారి తాత్విక, మతభావాలగూర్చి, మొత్తం ఇస్లామ్ మతంగురించి యీ గ్రంథం అనేక కొత్తవిషయాలను వెల్లడిస్తుంది. (టాస్)

మహిళలకు కుట్టుపని శిక్షణ కేంద్రాలు

సికింద్రాబాదులో ఏర్పాటు

సికింద్రాబాదు, జన 24

నగరంలో నిరుద్యోగుల వివరాలను సేకరించి జాబితాను తయారు చేయవలసిందని యిటీవల జిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశంలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కార్యకర్తలకు సూచించారు. పై సమస్య పరిష్కారం జిల్లా కాంగ్రెసు సంఘము ద్వారా జరగటానికి యీ పద్ధకం వీలేర్పరచగలదని, దానికి ప్రభుత్వం అవరోధాలు కల్పించబోదని ఆయన అన్నారు.

ఇక్కడ కోర్టు ఆవరణలోని మహిళల వర్కుషాప్‌లో యీ నెల 26 న ఒక కుట్టుపని శిక్షణ కేంద్రం ప్రారంభించ బడుతుంది. అదనముగా మరో రెండు మూడు యీ మాదిరి కేంద్రాలు ప్రారంభించ బడుతాయని తెలుస్తున్నది. జిల్లా కాంగ్రెసు సంఘం నగరంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

అనుపత్తి

రాష్ట్ర సిబ్బంది జీవిత భీమాపథకం క్రింద నిర్వహించబడుతున్న వైద్యశాలలలో గత నెలలో దాదాపు 1,08,734 మంది చికిత్స పొందారు. 84 మంది చికిత్స నిమిత్తము యీశాలముల్లో వివిధ వైద్యశాలలలో చేర్చబడ్డారు.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయునదేమనగా నేను మలక్‌పేట పట్లన్ (ఉస్మాన్‌నగర్) లోని ఇంటి నెంబర్. 16-2-163 గల శ్రీ యరువుల దానయ్య వల్లు మైసయ్య నివాసము పోలీస్ బ్యాండ్ మూసారాంబాగ్ హైదరాబాద్‌గారి స్వంత ఇల్లు కొనుటకు బయానా ఇచ్చినాను సదరు ఇల్లు నేను కొనుటకు ఎవరికేని ఏదేని ఆక్షేపణ ఉన్న యెడల నేటినుండి వారము దినములలోపల తెల్పగలరు గవుడు దాటినట్టు రిజిష్టరీ చేయించుకొనబడును తర్వాత ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు

లింగమ్మ

భర్త జే అర్జపల్లి.

C/o డి. రామచంద్రం

ఫోర్మన్ గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్, హైదరాబాద్.

4 వ సంయుక్త వారము!

ఎస్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణమ్

(తెలుగు)

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ 8 ఆటలు: 2-0, 5-45, 9-30.

సికింద్రాబాద్ 2 ఆటలు: 5-45, 9-30.

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

శ్రీసుందర్ - ఖమ్మం

హనుమాన్ - రాయ్‌చూర్

ఈస్టుఇండియా విడుదల.

(Trupix.)

శాలివాహన శకము 1883 మాఘ శుక్ల పంచమి తిథి 4. 10-47 వ్యవధి తే. 6-45 మధ్య 5-29 నుండి 7-19 వరకు

(శాలివాహన శకము: 5-11-1882)

26-1-1961 గురువారము

"కడు బెట్టి దుండు కాలుండు, మిడుక మిడుక నపహరించు మీ రీయాసల్ విడువుఁడు బాలునికి సుగతిఁ బడయుడు దానాదు లైనబహుధర్మములన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 జనవరి 25

బుధవారము

ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రెండు ప్రణాళికలు

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలము త్వరలో పూర్తి కానున్నది. మూడవ పంచవర్ష ప్రణాళిక వెంటనే ప్రారంభము కానున్నది. ఈ సందర్భములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పక్షాన, రెండవ ప్రణాళికలో 1959-60 సంవత్సరమున జరిగిన ప్రగతిని వివరించుచు ఒక గ్రంథమును అర్థగణాంక శాఖ ప్రకటించినది. ఈ గ్రంథములో యీ రెండు ప్రణాళికలలోని అభివృద్ధిని సమీక్షించి రెండు అధ్యాయాలు కూడ చేర్చబడినవి. ఇందులో వివిధ రంగాలయందు గడచిన పది సంవత్సరాలలో జరిగిన ప్రగతి వివరించబడినది. ఇందుకు సంబంధించిన అంకెలు మొదలైన వివరాలు, యీ పుస్తకములో యీయబడినవి. ఈ విధముగా రెండవ ప్రణాళిక పూర్తి యగుచున్న సందర్భములో గడచిన దశాబ్దమున వివిధ రంగాలలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొనుట సమంజసముగా నున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము 1956 సంవత్సరము నవంబర్ నెలలో స్థాపితమైనది. అనగా రెండవ ప్రణాళిక ప్రారంభమైన తరువాత యీ రాష్ట్ర స్థాపన జరిగినదన్న మాట హైదరాబాదు విభజన, తెలంగాణ జిల్లాలను ఆంధ్ర రాష్ట్రములో కలిపి ఆంధ్రప్రదేశ్ యేర్పాటు ఫలితముగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థపైన పడిన ప్రభావమును గూడ యీ సందర్భమున గమనించవలసి యుండును. దీనికి రెండు సంవత్సరాలు ముందుగా మద్రాసు నుండి ఆంధ్ర జిల్లాలు వేరుచేయబడి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రము యేర్పాటు జరిగియుండెను. ఈ సంఘటనల ప్రభావాలనుండి నిలద్రొక్కుకొని ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, ద్వితీయ ప్రణాళికలో నిర్ణయించిన కార్యక్రమాలను అమలు గావించుటకు శ్రద్ధ వహించవలసి వచ్చినది. ఈ సత్యమును యీ సందర్భమున గమనించవలసి యుండును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్ని ప్రాంతాలు సమానముగా అభివృద్ధిపొంది యుండలేదు. కొన్ని ప్రాంతాలు చాల వెనుకపడి యున్నవి. ఈ ప్రాంతాల అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలసిన బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్వీకరించవలసి వచ్చినది. ఈ బాధ్యతా నిర్వహణలో ప్రభుత్వము యేవిధముగా కృషి చేసి యెంతవరకు సఫలత పొందినదను ప్రశ్నకు సమాధానము కూడ యీ సందర్భమున ఆలోచించుకొనవలసి యున్నది.

ఈ పుస్తకములో చేసిన వివరణ ప్రకారము, సహకారము, విద్య, స్థానిక పరిపాలన, రోడ్ల విస్తరణ మొదలైన రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రశంసనీయమైన కృషి జరిగినదని వెల్లడి యగుచున్నది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము వ్యవసాయం-ప్రధాన వృత్తిగా కలిగిన రాష్ట్రము, అందుచేత సమస్త అభివృద్ధికి వ్యవసాయము పునాది యని చెప్పవచ్చును. కావున ఈపుస్తకములోని అంకెలను పరిశీలించినప్పుడు, యీ పునాదిని మరింత దృఢతరము గావించవలసిన అవశ్యకత వెల్లడి యగుచున్నది. వ్యవసాయ రంగములో ఉత్పత్తిని యితోధికముగా పెంచగల అవకాశాలు మన రాష్ట్రములో పుష్కలముగానున్నవి మూడవ ప్రణాళికలో యీఅవకాశాలను సంపూర్ణముగా వినియోగించుకొనవలసి యుండును. పోచంపాడు ప్రాజక్టు తక్షణ ప్రారంభమున్నూ చిన్న నీటి వనరుల అభివృద్ధి మొదలైన అవసరాలను గూర్చి మూడవ ప్రణాళికలో శ్రద్ధ వహించవలసి యుండును.

ఈ పుస్తకమునందలి గత దశాబ్దమున జరిగిన ప్రగతి సమీక్షను పరిశీలించినప్పుడు పారిశ్రామిక రంగములో గణనీయమైన అభివృద్ధి యేమియును జరుగలేదని సర్వసాధారణముగా అందరు చెప్పుకొను సత్యము మరొక పర్యాయము ఋజువగుచున్నది. అందుచేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మూడవ ప్రణాళికయందు పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యుండును. గత వారము జరిగిన ప్రణాళికా వారోత్సవములో నొక సమావేశమునందు ప్రసంగించుచు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు పారిశ్రామిక రంగమున వివిధ రాష్ట్రాల మధ్యగల వ్యత్యాసమును రాబోవు అయిదు సంవత్సరాలలో తొలగించవలసి యుండుననియు, ఆంధ్రప్రదేశును పారిశ్రామికముగా అభివృద్ధి గావించవలసి యుండుననియు ఉద్ఘాటించినారు. గడచిన పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో క్రొత్తరైల్వే లైనులు యేమి యును యేర్పాటు కాలేదు. విశాఖపట్నమునుండి కాజీపేట వరకు నేరుగా ఒక రైల్వే లైనును వేయుట జరుగగలదని చాల కాలము నుండి ఆశించబడుచుండెను. కాని యీ ఆశ నెరవేరలేదు. పారిశ్రామిక రంగమునందువలెనే, రైల్వేలైను యేర్పాటులో గూడ ఆంధ్రప్రదేశ్‌కు చాల అన్యాయము జరిగినది. మూడవ ప్రణాళిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో రైల్వే లైనుల విస్తరణను గూర్చి కూడ ప్రత్యేక శ్రద్ధ తీసికొనవలసి యుండును.

మణిపూర్ సత్యాగ్రహ విరమణ

ఇంఫాల్, జన 24

మణిపూర్‌కు బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గత 9 మాసాలుగా సాగుతున్న సత్యాగ్రహోద్యమం యీనెల 20 వ తేదీతో విరమింప బడింది. 8 మంది సభ్యులుగల అఖిలపక్ష ప్రతినిధి వర్గం యీ మధ్య ప్రధాని శ్రీ నెహ్రూను, హోంమంత్రి పండిత పంత్‌ను కలిసి సంప్రదించిన ఫలితంగా యీ ఉద్యమ విరమణ జరిగింది.

హైదరాబాద్‌లో కూడా క్రికెట్ టెస్ట్ ఆటలు

క్రికెట్ కంట్రోలుబోర్డు పరిశీలన

హైదరాబాద్, జన 24

హైదరాబాదులో కూడ క్రికెట్ టెస్టు పోటీలు యేర్పాటు చేయాలని, యిటీవల ఢిల్లీలో జరిగిన భారత క్రికెట్ బోర్డు సమావేశంలో, హైదరాబాదు క్రికెట్ క్రీడాకారుల సంస్థ ప్రధాన కార్యదర్శి, ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు గులాం అహ్మద్ గట్టిగా వాదించారు.

బొంబాయి, మద్రాసు కలకత్తా నగరాలను క్రికెట్ టెస్టు పోటీలు జరిగే శాశ్వత కేంద్రాలుగా నిర్ణయించాలని మిగిలిన పెద్ద నగరాలలో క్రికెట్ టెస్టు ఆటలు వరుస పద్ధతిని నిర్వహించాలని బోర్డు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇంకా ఢిల్లీ రాజధాని అయినందువల్ల దాని ప్రత్యేకతను గమనించి విడువకుండా పై మూడు నగరాల జాబితాలో చేర్చటం జరుగుతున్నది. దక్షిణ భారతంలో హైదరాబాదు క్రికెట్ టెస్టు ఆటలు నిర్వహించడానికి అన్ని మంచి అర్హతలు వున్న నగరం కనుక ప్రతి రెండు మూడేండ్ల కొకసారి యిక్కడ క్రికెట్ టెస్టు పోటీలు నిర్వహించడానికి బోర్డు భావిస్తున్నట్లు తలంచబడుచున్నది.

కాన్పూరును విదేశీ జట్టులతో పోటీలకుస్థానముగా ఎన్నికచేసినప్పటికీ అక్కడ యీ కార్యక్రమాలు నిర్వహించడానికి కారణాంతరాలవల్ల సాధ్యంకాదని, యీ అభిప్రాయ మేర్పడటానికి గతంలో క్రీడాకారులపై దౌర్జన్యం జరగటమేకాక స్టేడియం ఆస్తిని నాశనం చేయడం మొదలైన సంఘటనలు ప్రబల కారణములని చెప్పబడుచున్నది.

హైదరాబాదు విషయంలో, లోగడ పౌరులు క్రీడాకార్యక్రమాల పట్ల శ్రద్ధ తీసుకొని ప్రోత్సహిస్తూ విరాళాలివ్వకపోవడం ఒక అభ్యంతరంగా కనబడుతున్నది. అయినప్పటికీ పాత అభ్యంతరాన్ని త్రోసి రాజు చేయగలభావంలో బోర్డుకు కలగటానికి ప్రస్తుతం యిక్కడ సాగుతున్న క్రీడా పోటీలను చూస్తున్న ప్రేక్షకులే తోడ్పడుతున్నారు.

హైదరాబాద్‌లో టెస్టుపోటీలు పెట్టాలన్న అభ్యర్థనను కేంద్రసంఘం మళ్లీ పరిశీలించగలదని ఆశించబడుచున్నది.

పరిషత్తులు, సమితుల్లో ముస్లింలకు సీట్లు కేటాయింపు?

మహబూబ్‌నగర్ డి. సి. సి. సభ్యుని ధోరణి

మహబూబు నగరం, జన 24

జనవరి 14 తేదీనాడు స్థానికంగా వెలువడు "శామీర్" అను ఉర్దూ వారపత్రికలో డి. సి. సి. సభ్యులగు హసన్ మహమ్మద్ పైల్వాన్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెట్రీగారికి జిల్లా పరిషత్తులలోను పంచాయతీ సమితులలోను ముస్లింలకు ప్రత్యేక స్థానములు కేటాయించ బడాలె అంటూ లేఖ వ్రాసినట్లు ఒక వార్త ప్రచురించ బడినది ఈ వార్తవలన ప్రస్తుతము స్థానిక జాతీయ వాదులలో కొంత అలజడి ప్రారంభమైనట్లు తెలిసినది. శ్రీ పైల్వాన్‌కు చీఫ్ సెక్రెటరీ జవాబు వ్రాస్తూ శాసనములో అవకాశములేని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఏమీ చేయలేదంటూ ఆయా ప్రాంతపు పరిస్థితుల దృష్ట్యా స్థానికంగా పరిష్కరించుకోవడము మంచిదని తెలిపినట్లు కూడా ఈ పత్రిక ప్రచురించినది. స్థానిక జిల్లా కాంగ్రెస్‌లో ప్రముఖ జాతీయవాది అనబడు మహమ్మదు శ్రీ హసన్ పైల్వాన్ ప్రకటిస్తున్న యీ ధోరణి స్థానిక కాంగ్రెస్ వాదులలో ఆశ్చర్యాన్ని కలిగించినట్లు తెలిసినది.

బేసిక్ విద్యా వారోత్సవం

మహబూబ్‌నగర్‌లోని బేసిక్ ట్రైనింగ్ స్కూల్ వారి యాజమాన్యమున జనవరి 20 తేదినాడు బేసిక్ విద్యా వారోత్సవములు జిల్లా సెషన్ జడ్జి శ్రీ రాంలాల్ కిషన్‌గారి ఆధ్వర్యమున ప్రారంభించబడినది.

బేసిక్ విద్యార్థుల ప్రార్థనానంతరము శ్రీ లాంలాల్ కిషన్ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి బేసిక్ విద్యా విధానము పునాది కాబట్టి గాంధీజీ ఏర్పరచిన ఈ విద్యావిధానమును అధ్యాపకులు విద్యార్థులు సక్రమంగా అర్థము చేసుకొని జాతీయతా దృక్పథముతో ఉజ్వల భవిష్యత్తు నిర్మించవలయునని తెలిపిరి. తర్వాత విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమానంతరము తేనీట విందు జరిగినది.

భరత నాట్య ప్రదర్శనము

స్థానిక రామమందిరములో శ్రీ సీతారామాంజనేయ భక్త సమాజము వారి యాజమాన్యములో జనవరి 21 తేదీ రాత్రి శ్రీ కేశవనాథ్ కర్నాటక భరతనాట్య ప్రదర్శనము జరిగినది. ప్రదర్శనానంతరము సమాజ అధ్యక్షులగు డాక్టర్ కేశవులు శ్రీ కేశవనాథ్‌కు రు. 116 లు బహూకరించిరి.

బూరుగుగడ్డ గ్రామముపై కమ్యూనిస్టుల దాడి

పోలీసు చర్యనాటి వాతావరణాన్ని జ్ఞప్తికి తెచ్చిన దౌర్జన్యం

బూరుగడ్డ, జనవరి 24

బూరుగడ్డ గ్రామములో కమ్యూనిస్టు గుండాలు కాంగ్రెసు కార్యకర్తలపై వారి ఇండ్లపై యీనెల 19 వ తేదీన చేసిన దాడులు, అమానుష చర్యలు బీభత్సాలు అనేక ప్రమాదములు తెచ్చిపెట్టినవి. శ్రీ తిరుమల రావు (జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) శ్రీ టి. వి. సీతారాంరావు (జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు) శ్రీ ఎ. వాసుదేవరావు, శ్రీ నాగేశ్వరరావు, (పి. సి. సి. సభ్యులు) తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఓంకారం, శ్రీ పాపిరెడ్డి (జిల్లాపరిషత్తు సభ్యులు) శ్రీ వాచిరావు (మండల కాంగ్రెసు అధ్యక్షులు) శ్రీ గోపాలరావు (సమితి ఉపాధ్యక్షులు) మొదలగువారు 18వ తేదీన ఆ గ్రామము వెళ్ళి పరిస్థితులను చూచారు.

బేతవోలు గ్రామపంచాయతీ ఎన్నికలలో విజయము లభించినదన్న కారణముచే సంక్రాంతి పండుగ దినమున జల్సా దేసుకొని దాదాపు 50 మంది కమ్యూనిస్టు దుండగీండ్రు కర్రలు తీసుకొని "కమ్యూనిస్టులు విజయము సాధించారు." "కాంగ్రెసును అంతము చేస్తాము అంటూ నినాదాలు ఇస్తూ ఊరు తిరుగటము ప్రారంభించారు. సంక్రాంతి పండగలో దేవాలయమునకు పోయి పండుగ వేడుకలో నిమగ్నమైన కాంగ్రెసు వారినిబజార్లలోగిల్లుకొనుటప్రారంభించారు. బాకీ పంచాయతీలో కోళ్ళకు తీసుకొని మీనయ్య అనే కమ్యూనిస్టు కోటయ్య అనే కాంగ్రెసు కార్యకర్తపై దాడిచేసి శరీరము చిట్లకొట్టి, కాలుబొక్కపగి లేటంత గాయపరచినారు.

ఈ సందర్భములో మహబూబునగరు స్టేషన్‌కు రిపోర్టు చేయుటకు వెళ్ళే పోలీసు జవాన్‌ను చుట్టుముట్టి సైకిలును విరగగొట్టి రిపోర్టు బయటికి పోకుండా జేశారు. అతర్వాత మీనయ్య, కోటయ్యచే దెబ్బలు తినటము దాదాపు 100 మంది కమ్యూనిస్టులు కర్రలు పుచ్చుకొని గ్రామములో కాంగ్రెస్ కార్యకర్తల ఇండ్లపై దాడి చేశారు. వాకిటి వెంకయ్యచెయ్యి విరగగొట్టారు. అతని కొడుకును, కోడలు (బాలెంత)ను తీవ్రముగా కొట్టారు.

గువ్వల నారయ్య ఇంటికి తాళం వేసి వుంటే విరగగొట్టి మంచాలు కుండలు పగులగొట్టి ఇల్లు చెల్లా చెదరు చేశారు ప్రక్కఇంటివాండ్రుజోక్యము తీసుకోకుండా ఇండ్లపై రాళ్ళవర్షం కురిపించారు. సురభి బొర్రయ్య ఇంటిపైబడి అతని భార్య మట్టమ్మను కొట్టారు, పైగా రు.60దోచుకున్నారు. గువ్వల కనకమ్మపై దాడిచేసి కొట్టినారు.

ప్రాణభయముచే కాంగ్రెసు కార్యకర్తలు గ్రామపెద్ద అయిన నారాయణరావు ఇంటికి చేరినారు. ఈజాడ తెలిసి కమ్యూనిస్టులు నారాయణరావు ఇంటిని చుట్టుముట్టారు. తలుపులు విగించి ఉండబట్టి గడ్డపారలతో తలుపులు బద్దలుకొట్టి లోపట జొరబడుతున్నప్పుడు తుపాకి కాల్పుజరుగటముతో దుండగీండ్రు పారిపోయినారు.

గ్రామములో రిజర్వు పోలీసు మకాం పెట్టబడింది. పోలీసులు కొందరిని అరెస్టు చేశారు.

బూర్గుగడ్డలో కొట్టటము ఇండ్లు లూటీ చేయటము పోలీసు యాక్షన్ నాటి కమ్యూనిస్టుల చర్యలను జ్ఞప్తికి తెచ్చినవి. ప్రభుత్వము గట్టి చర్యతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

(ఎ. వి)

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం

బ్రిటన్‌లో ప్రత్యేక సంచిక ప్రకటన

లండన్, జనవరి 24

భారత దేశంలోని దుర్గాపూర్ ఉక్కుకర్మాగారం గురించి బ్రిటన్‌లోని "బిజన్-కోల్ క్రేడ్స్ రెవ్యూ" ప్రత్యేక సంచిక ప్రకటించింది బ్రిటన్ భారత దేశాల సహకారంవల్ల ఎంత మంచిఫలితాలు సిద్ధించేదీ వివరించే నిదర్శనలలో దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం మరొకటని ఈపత్రికలో వ్రాసిన వ్యాసంలో భారత దేశంలో ఇటీవలి వరకూ యునైటెడ్ కింగ్డమ్ హైకమీషనరుగా పనిచేసిన శ్రీ మాల్కమ్ మాక్డొనాల్డు వివరించారు

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం నిర్మించుతున్న ఇండియన్ స్టీల్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సహకారంతో యీసంచిక ప్రచురించబడింది.

భారత దేశ పర్యటనలో దుర్గాపూర్ ఉక్కుకర్మాగారాన్ని ఎలిజబెత్ రాణి చూస్తారు.

హరిజన గృహవసతికై రు. 56700 గ్రాంట్ల మంజూరీ

నల్గొండజిల్లా సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘం నిర్ణయం

నల్గొండ, జన 29

చెర్లపల్లి, పోచంపల్లి గ్రామాల్లో కేంద్ర పదకాల ప్రచారం పెడ్డూల్డు కులాలవారి నిమిత్తం రెండు పారిశ్రామిక ఉత్పాదక- శిక్షణ కేంద్రాలు ఏర్పాటవుతున్నట్లు సాంఘిక సంక్షేమ స్థాయీసంఘ సమావేశంలో నల్గొండ జిల్లా కలెక్టర్ అల్లా యార్ ఖాన్ తెలియబరిచారు. ఈ కేంద్రాల్లో పెడ్డూల్డు కులాల అభ్యర్థులకు నేత పని, తోళ్ళ పదునుచేయడం, ఇతర తోళ్ళ వస్తువుల ఉత్పత్తులందు శిక్షణ నిస్తారు.

ముడిసరుకుల కొనుబడి నిమిత్తం యీ కేంద్రాలకై నల్గొండ జిల్లా పరిషత్తు ఒక్కొక్కదానికి 4 వేలు చొప్పున మంజూరు చేసింది.

హరిజనుల గృహాల పరిస్థితులను కూడా గమనించిన పిమ్మట యీ స్థాయీ సంఘం భువనగిరిలో 80 ఇళ్ళకు, వీరెడ్డి పల్లెలో 10 ఇళ్ళకు, సూర్యాపేటలో 20 గృహాలకు, హుజూర్‌నగర్‌లో 10 ఇళ్ళకు గ్రాంట్లు మంజూరుచేయడానికి నిర్ణయించింది. ఇంటికొక్కంటికి రు. 810 మంజూరు కాగలదు.

జిల్లా క్రీడోత్సవాలు

జిల్లా క్రీడా సంఘం కూడా కలెక్టరు అధ్యక్షతన సమావేశమై జనవరి 29 నుండి ఫిబ్రవరి 6 వరకు జిల్లా క్రీడోత్సవాన్ని నల్గొండలో జరుపడానికి నిర్ణయించింది. ఈ క్రీడోత్సవాల్లో అన్ని పాఠశాలలు, కాలేజీలు, ప్రయివేటు క్లబ్బులు, ప్రజలు పాల్గొనవచ్చునని కలెక్టరు వివరించారు.

పోటీలకై హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్ నిర్ణయింప బడ్డాయి.

నల్గొండనుండి నార్కెట్‌పల్లివరకు సైక్లింగ్ పోటీకూడా చేర్పబడుతుంది.

మహిళా మండలి స్థాపన

ఆలేరు పంచాయతి సమితి బ్లాకులోని వంగపల్లి గ్రామంలో 28 మంది సభ్యురాండ్రతో మహిళామండలి ఏర్పాటు చేయబడింది, ఆలేరులో కూడా 80 మందితో మహిళా సమాజం స్థాపించ బడింది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని సమాచారశాఖ పెవిలియన్‌ను రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జనవరి 20న సందర్శించారు.

వయోజన ఓటింగ్‌తో ప్రపంచ పార్లమెంటు

అంతర్జాతీయ సమస్యలకు పరిష్కార మార్గంగా డా॥ లోహియా ప్రతిపాదన

హైదరాబాదు, జన 24

ప్రస్తుత అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి వయోజన ఓటు పద్ధతిని ఎన్నుకోబడే ప్రపంచ పార్లమెంటు ఒక్కటే మార్గం కాగలదని సోషలిస్టు నాయకుడు, డా॥ రామనోహర లోహియా నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో అభిప్రాయం వెల్లడించారు.

అమెరికా అధ్యక్షపదవికి పోటీలో నిక్సన్‌ను కెన్నడి ఓడించగగడానికి ఒక కారణం రష్యాప్రధాని కృశ్చేవ్ అనీ అందువల్ల కెన్నడీ హయాంలో కృశ్చేవ్‌తో సంబంధాలు కూడగలవనీ డా॥ లోహియా భావిస్తున్నారు. డెమోక్రాటిక్ పార్టీవారి విదేశాంగ విధానంలో కొంత సడలింపు ఉండే మాట వాస్తవమేనని అయితే వారికి చికాకు, కోపం వస్తే రిపబ్లికన్లకన్న నికృష్టంగా ప్రవర్తిస్తారనడానికి ఇరవై వరకు జరిగిన యుద్ధాలన్నీ డెమోక్రాట్ల హయాంలోనే జరిగాయన్న దొక నిదర్శనమని శ్రీ లోహియా పేర్కొన్నారు.

ఇప్పటికీ ఇండియాకు అమెరికా ధన సహాయం చేస్తూనే ఉండగలదని శ్రీ లోహియా మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

సమితి - చైనా

ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వ సమస్యకు ఏర్పడుతున్న ప్రతిష్టంభనను గురించి ప్రస్తావించి డా॥ లోహియా ఫార్మోజా ప్రతినిధిని తొలగించ కుండా కమ్యూనిస్టు చైనా ప్రతినిధికి స్థానమివ్వడమే పరిష్కార మార్గమని తాను 1951 నుండి చెబుతూనే ఉన్నానన్నారు. భద్రతా సంఘంలో మాత్రం శాశ్వత ప్రాతినిధ్యం అనీ వీటో హక్కుఅనీ ఉండరాదని తన అభిప్రాయాన్ని శ్రీ లోహియా వెల్లడించారు.

ప్రపంచ ఉద్రిక్తతలకు సమస్యలకు పరిష్కార మార్గం ప్రపంచ పార్లమెంట్ ఏర్పాటేనని యీ ప్రపంచ పార్లమెంటు ఏర్పాటులో ప్రాంతాలవారీగా చిన్న రాజ్యాలకు వెయిటేజి యివ్వవచ్చుననికూడ డా॥ లోహియా సూచించారు.

నేపాల్ సంఘటన

నేపాల్ రాజు చర్యను డా॥ లోహియా సమర్థించలేదుగానిఅక్కడి మంత్రులు దేశ క్షేమం కాక స్వార్థపరత్వం ఆశ్రితపక్షపాతపట్ల శ్రద్ధ పూనినందున వారిని బర్తరఫ్ చేయడం తేలికగా సాగిందని భావించారు.

ఇండియా-చైనా వివాదం

చైనా – ఇండియా వివాదాన్ని గురించి పేర్కొంటూ డా॥లోహియా చైనాకు తగు జవాబివ్వ గలిగేట్లు ఇండియా పారిశ్రామికంగా ఆర్థికంగా స్థోమత సంపాదించు కోవాలన్నారు. దేశ సరిహద్దులు ఉల్లంఘించ బడితే సైన్యం వినియోగింప బడవలసినదేనన్నారు. ఈ పని 1948-49 లో మానసరోవర ప్రాంతంలోను లేదా 1957లో లడక్ ప్రాంతంలో చైనా జరిగిఉండవలసిందని డా॥ లోహియా అన్నారు. సాంస్కృతికంగా నే కాక భౌగోళికంగా కూడా కైలాస్, మానసరోవరాలు భారతాంతర్భాగాలేనని డా॥ లోహియా పునరుద్ఘాటించారు.

మెదక్ జిల్లా సంగీత నాటక గోష్ఠి

కొండపాక హైస్కూలుకు ప్రథమబహుమతి

సంగారెడ్డి, జనవరి 24

సిద్దిపేటలో మెదక్ జిల్లా సంగీత నాటక గోష్ఠిని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. నరసింహారెడ్డి యీ మధ్య ప్రారంభించినప్పుడు ప్రణాళికా కార్యక్రమాల విజయవన్నిర్వహణలో సాంస్కృతికరంగం ఎంతో ప్రధానమైనదన్నారు. జిల్లాకలెక్టర్ శ్రీ టి.ఎన్. కపూర్ అధ్యక్షత వహించారు.

సిద్దిపేట, రామాయంపేట, దుబ్బాక, కొండపాకలనుండి వచ్చిన బృందాలు యీగోష్ఠిపోటీలలోపాల్గొన్నాయి.

కొండపాక జిల్లా పరిషత్ హైస్కూలు బృందం ప్రదర్శించిన "నూతన కాంతులు" అను నాటకం ఉత్తమ ప్రదర్శనగా బహుమతి పొందింది. సిద్దిపేట ప్రభుత్వోన్నత పాఠశాలవారు ప్రదర్శించిన "నవ చైతన్యం" నాటకానికి రెండోస్థానం లభించింది.

జిల్లా విద్యాధికారి శ్రీ గోపాల కృష్ణరావుస్వాగతోపన్యాసమిచ్చారు. దాదాపు 10 వేల మంది యీప్రదర్శనలకు హాజరయ్యారు.

మెదక్ జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి ధన్యవాదాలు తెలిపారు.

దక్షిణాఫ్రికా రిపబ్లిక్

కామన్వెల్తులోనే ఉండగలదని వెర్వోర్డు

కేప్‌టౌన్, జన 24

కామన్వెల్తు వ్యవస్థ ప్రస్తుత తరహాలోనే పనిచేస్తూ యూనియన్ అంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకొనకుండా ఉండేట్లయితే దక్షిణాఫ్రికా రిపబ్లిక్ కామన్వెల్తు సభ్యదేశంగానే ఉండగలదని దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెండ్రిక్ వెర్వోర్డు ప్రకటించాడు.

ఉన్న వసతులతోనే ఉత్పత్తులు పెంచే మార్గము

మద్రాసులో పారిశ్రామిక ఇంజనీర్ల శిక్షణ తరగతులు

మద్రాసు, జనవరి 24

కార్మికులసంఖ్య పెంచకుండా, ఉన్న యంత్ర పరికరాలతోనే ఫ్యాక్టరీల ఉత్పత్తిని పెంచవచ్చునన్న విషయం మీద మద్రాసులోని 19 ప్రముఖ సంస్థల ఇంజనీర్లు ఇప్పుడొక ప్రయోగం చేస్తున్నారు. మద్రాసు ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఏర్పాటుచేసినపని, పరిశీలన, శిక్షణ కోర్సులో ఈప్రయోగం జరుగుతున్నది. అమెరికన్ పారిశ్రామిక ఇంజనీర్ జాన్ పి. టహీరన్ ఈతరగతులు నడుపుతున్నారు. ఇటీవలనే ఈయన బొంబాయిలో ఇటువంటి తరగతులు నడిపి ఉన్నారు. ఈయనను ఇండియాలోని అమెరికన్ సాంకేతిక సహకార సంస్థ (టి సి ఎం.) జాతీయ ప్రొడక్టివిటీ కౌన్సిల్‌తో పనిచేయటానికి పంపింది.

ఒక ఫ్యాక్టరీవారు ఈపద్ధతులు అనుసరించటంవల్ల ఉత్పత్తిని 2.0 శాతం దాకా పెంచగల్గారని శ్రీ టహీరన్ చెప్పారు. ఉత్పత్తిపనిని అదివరకు 76 పనులుగా జరుగుతున్న దానికి 26 పనులకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండర్ ప్రకటన

పబ్లిక్ వర్క్స్ శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుంచి సీలువేయబడిన టెండర్లను ఈ క్రింద నుదహరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం వుజ్జాయింపు	ప్రథమ ధరావతు సొమ్ము	కంట్రాక్టు విధము
1.	హైద్రాబాద్ నగరములో ఫతేమైదాన్ వద్ద పాపులు లేని భాగమును జేసుమెంటు మట్టము పైకి నిర్మించుటకు.	రూ. 5,70,000/-	రూ. 14,250/-	సీసు వర్కు కె 2.

గమనిక

1. టెండర్లను తేది. 20-2-1961న సాయంకాలము 3-30 గంటల వరకు తీసుకొనబడును. మరియు ఆదే రోజు సాయంకాలము 4.00 గంటలకు ఈ దిగువ సంతకము చేసిన అధికారిచే విప్పబడును.
2. టెండర్ పత్రములను పెడ్యూలురేట్లు, స్పెసిఫికేషనులతో సహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది. 8-2-1961 నుంచి 15-2-1961 వరకు, టెండరు పత్రములయొక్క ధర రూ. 25.50 నయాపైసలు చెల్లించినచో అమ్మబడును.
3. ఒప్పందం పత్రముపై సంతకము చేసిన తేదినుండి 12 నెలలలోగా పని సంతా పూర్తి చేయవలెను. (ఒప్పందం పత్రముపై సంతకము చేసిన తేదిని మార్కౌటు చేసిన తేదిగా పరిగణింపబడును).
4. ఆదాయపు పన్నును పూర్తిగా కట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి పంపనర్హత కలదు.
5. పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.

(సం.) టి. వి ర్నా ధ రా య్

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్
సర్కిల్ రెడ్‌హిల్స్ హైద్రాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్:

1. ఎ బస్సులమీదను, బి బస్సు షెల్టర్లమీదను ప్రకటనల ప్రదర్శనమునకును.
2. ఫలహారములు మొదలగు వాటిని విక్రయించుటకును.
3. పుస్తకముల దుకాణములకును కాంట్రాక్టులకు నిర్ణీతమైన టెండరు ఫారములను, పూర్తి వివరములతో నింపి సీలు చేసి నకవర్లలో 24-2-1961 మధ్యాహ్నము 12-00 గం॥ ల లోపున మా ఆఫీసుకు చేరునట్లు పంపవలెను.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు, నిర్ణీతమైన టెండరు ఫారములు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను డిపో సూపరువైజర్ల వద్దను, మా ఆఫీసులో దొరుకగలవు. దరఖాస్తు పెట్టుకొని వాటిని తెప్పించుకొనవచ్చును.

ముషీరాబాద్,
హైద్రాబాద్.
18-1-1961

గురుప్రసాద్,
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్.

టెలిగ్రాములను
విడి విడిగా
స్పష్టంగా వ్రాయండి

టెలిగ్రాములను అస్పష్టంగా వ్రాయడంవల్ల పొరపాట్లు జరిగి గందరగోళం కావచ్చు; అపార్థాలకు దారితీయవచ్చు. అక్షరాలు కొలికి వ్రాస్తే ఆలస్యం కావచ్చు.

మీ సౌకర్యం కోసం
మీతో సహకరించండి

తంతి - తపాలా శాఖ

DA 60/55L

ఆకాశవాణి

హైద్రాబాదు ఎ

గురువారం జనవరి 26

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 విజయవాడ తె, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీతపరిచయకార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

9-15 రిపబ్లిక్ సైనిక కవిన్యాసం (ఢిల్లీనుండి రిలే) 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 దేశ నిర్మాతలస్తుతి గీతావళి, 12-45 తెలుగులో కడంబ కార్యక్రమము 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడనుండిరిలే.) 1-50 తె.వా, 2-00 డి. వి. పలూసకర్ : 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 పద్య పఠనం (ఉర్దూ), 7-30 ఆం. ప్ర. గవర్నర్ రిపబ్లిక్ డే సందేశం, 7-45 రాగం, తానం, పల్లవి. 8-30 రేడియో వార్తా చిత్రం (ఢిల్లీ నుండి రిలే), 8-40 విరామ సంగీతం 8-45 ఎస్. ఎస్. బాలముకుంద్ : ఖయాల్, 9-00 ఆం-వా; 9-15 ఉ-వా, 9-30 నృత్యమునకు మార్గాలు (ఢిల్లీనుండిరిలే), 10-00 శ్యామ శాస్త్రి కృతులు (విజయవాడ నుండిరిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

80.86మీ(3720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 నేతి శ్రీరామశర్మ, 1-30 హైద్రాబాదు ఎ వలె, 2-00 ఎ. ఆర్. వెంకటరామన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 రాజధానియందు రిపబ్లిక్ డే విశేషాలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-10 దోమాడ చిట్టి అబ్బాయి : 8-00 ఆం-వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

9-15 రిపబ్లిక్ డే సైనిక విన్యాసం, (ఢిల్లీ నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12.00 దేశ నిర్మాతలస్తుతి గీతావళి (ఢిల్లీ నుండి రిలే), 12-45 హైద్రాబాదు ఎవలె, 1-00 జాతీయ గీతావళి, 1-30 విశ్వ విద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 పిల్లల ప్రత్యేకకార్యక్రమం, 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రిపబ్లిక్ డే సందేశం (హైద్రాబాద్ నుండిరిలే), 7-45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్ నుండిరిలే). 8-40 "నమో భారతమాత" 9-00 ఆం-వా, 9-15 రిపబ్లిక్ ఉత్సవాల నివేదిక రేడియో ప్రసారం (హైదరాబాదు నుండిరిలే), 9-30 నృత్యమునకు మార్గాలు, (ఢిల్లీ నుండి రిలే), 10-00 శ్యామ శాస్త్రి కృతులు : 10-30 జనగణమన వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

రవీంద్రవర్ధంతికి జర్మనీలో ఏర్పాట్లు

ఫ్రాంక్‌ఫర్టు, జన 24

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు శత సంవత్సర వర్ధంతికి, పశ్చిమ జర్మనీలో చాలాచోటుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫ్రాంక్‌ఫర్టు నగరంలోని సుప్రసిద్ధ సుశాలయం అయిన సెయింట్ పాల్సుచర్చిలో జర్మన్ ఫెడరల్ అధ్యక్షుడు డా॥ హెన్‌రిక్ లుబెక్ అధ్యక్షతన ఒకసమావేశం, రవీంద్రుని చిత్రరచనల ప్రదర్శనం ఒకటి, రవీంద్రుని గురించి, అతని రచనలగురించి, సుప్రసిద్ధులచే ప్రసంగాలు, అతని నాటకాలు ప్రదర్శించడం మొదలయిన కార్యక్రమాలు ఎన్నెన్నో దేశమంతటా ఏర్పాటుచేశారు. 20 ముఖ్యమైన నగరాలలో, ముఖ్యంగా బాన్, బెర్లిన్, ఫ్రాంక్‌ఫర్టు, స్టట్‌గార్టు, మ్యూనిచ్, హానోవర్, గెట్టింజెన్ కీల్ మొదలయినవాటిలో వీటినినిర్వహించబోతున్నారు.

రవీంద్రుని నాటకాలని, స్థానిక నాటకసంస్థతో, జర్మనీలోని భారతీయ విద్యార్థులు ప్రదర్శిస్తారు. రవీంద్రుని చిత్రరచనల కాపీలను తయారుచేయించి సరఫరా చేయడానికికూడా ఆయత్తాలుజరిగాయి. ఇవిగాక జర్మన్ సుప్రసిద్ధ పత్రిక "ఇండో ఆసియా" యీసందర్భంలో రవీంద్రుని పేరట ఒక ప్రత్యేక సంచిక ప్రకటించబోతోంది. జర్మన్ భాషలో రవీంద్రుని పుస్తకాలు చాలావరకు ప్రచురించిన పుస్తకసంస్థ "హైపరియన్-వెర్‌లాగ్" అన్నది రవీంద్రుని కార్యదర్శిగా పని చేసిన ప్రొఫెసర్ అమియాచక్రవర్తి సహకారంతో రవీంద్రుని రచనలను రెండు సంపుటాలలో ప్రకటించబోతున్నారు. రవీంద్రుడు 1921లో మార్బరు విశ్వవిద్యాలయంలో ఇచ్చిన ప్రసంగాన్ని జర్మనులు నేడుకూడా మరచిపోలేదు. (—ఇంట్రా)

యు. ఎస్. కు ఇండియా చక్కెర ఎగుమతి

ఇద్దరు ప్రతినిధుల ప్రయాణం

కొత్తఢిల్లీ, జనవరి 23
కొత్తఢిల్లి జనవరి 23

యునైటెడ్‌స్టేట్సుకు ఇండియా పంచదార ఎగుమతిగూర్చి చర్చించేందుకు భారత పంచదార మిల్లుల సంఘ ప్రతినిధులు ఇద్దరు యునైటెడ్ స్టేట్సుకు వెళ్లుతున్నారు. వీరిలో ఒకరగు ఈ సంఘ అధ్యక్షులు డి. డి. పూరి యునైటెడ్ స్టేట్సు బయలుదేరారు. దీనిఉపాధ్యక్షులుఎమ్. ఎస్. పిట్టీ త్వరలో బయలుదేరగలరు.

లావోస్ అంతర్యుద్ధ నివారణ

తటస్థ పరిశీలకబృందం ఏర్పడాలని లావోస్ ప్రధాని

వియంటేన్, జనవరి 23

లావోస్ ప్రధాని ప్రిన్స్‌బోన్ ఓమ్ దీర్ఘ కాలముగా నలుగుతున్న లావోస్ సమస్యా పరిష్కారానికి తటస్థ పర్యవేక్షక బృందం స్థాపన అవసరమని సూచించారు. ఇట్టిటీమును ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేయాలని తాము ఇంతకన్నా ఈ ప్రతిపాదనపై వివరించి చెప్పలేమన్నారు.

విజయవాడనుండి బొంబాయికి ట్రూ లైలు

పట్టణపరిశ్రమల ఛేంబర్ అభ్యర్థన

విజయవాడ, జన 24

విజయవాడ ఛేంబరు ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీ, కార్యనిర్వాహక వర్గపు అత్యవసర సమావేశము శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అధ్యక్షతన 19వ తేదీన జరిగినది.

తొలుత ఆంధ్ర ఆస్థాన కవి మహాకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ప్రసిద్ధ న్యాయవాదిగాను, హైకోర్టు జడ్జిగాను పేరెన్నికగన్న శ్రీ ముత్తి వెంకటసుబ్బారావుల మరణమునకు సంతాపమును తెలియజేస్తూ తీర్మానించబడింది. స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీలో ఛేంబరు ప్రతినిధిగా శ్రీ సుంకరకన కారావు నియమింపబడ్డారు.

విజయవాడపట్టణముఆంధ్రదేశము యొక్క కేంద్రస్థానము నందుండుటయేగాక ప్రముఖ వ్యాపారకేంద్రమై బొంబాయినగరముతో ప్రతివర్షమునకు ఒక్కసారిలోనే వ్యాపారములు ఆరు కోట్ల పైచిలుకువరకు సలుపుచున్నది. ఇదిగాక మిగిలిన సరుకులలో కూడా చెప్పదగిన వ్యాపారముజరుగుచున్నది. అందునలనవిజయవాడనుండి బొంబాయినగరమునకుప్రయాణికులు తగుసంఖ్యలో ప్రయాణముచేయుచుండిరి. ఇప్పుడు విజయవాడనుండి బొంబాయికి సరాసరి రైలు లేనందున వ్యాపారవర్గము తదితర ప్రయాణికులు ప్రయాణము చేయుటకు తగు సౌకర్యములు లేక చాల యిబ్బందులకు గురియగుటేకాక, వ్యాపారపురోభివృద్ధికి తీవ్రఆటంకము కలుగుచున్నది. కావున కేంద్రప్రభుత్వము వారు యీసమస్యను అతి జాగరూకతతోపరిశీలించి వెంటనే ప్రయాణికుల సౌకర్యార్థమై విజయవాడ నుండి బొంబాయికి ఒక ట్రూ లైయిన్‌ను నడిపించుటకు తగు యేర్పాట్లు చేయవలసినదిగా కోరుతూకూడా విజయవాడ పరిశ్రమల ఛేంబర్ తీర్మానించినది.

హిందూ కుష్టు నివారణ సంఘములో (జిల్లా బ్రాంచీలు) ప్రతినిధిగా యుండుటకు శ్రీ, కొల్లిపర వ్యాసోనారాయణను ఛేంబరు నియమించింది విజయవాడ పురపాలక సంఘ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగ పని చేయుచున్న శ్రీ అజిత్‌సింగ్, విజయవాడ పట్టణాభివృద్ధికి గాను సలుపుచున్న తీవ్రమైన కృషిని యీఛేంబరు అభినందించింది

మూడవ ప్రణాళికలో ఐదారు యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు

బెంగ్లూర్, జనవరి 23

సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం మాదిరి మూడవప్రణాళికలో ఐదారు యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు ఏర్పరచబడగలవని కేంద్ర ఆహార వ్యవసాయ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప తెలిపారు.

యాంత్రిక వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుగూర్చి ప్రభుత్వం ఒకకమిటిని ఏర్పరచినది. దీని నివేదికకై నిరీక్షింపబడుతున్నది. మైసూర్ ప్రభుత్వం ఇట్టి క్షేత్ర స్థాపనకు పదివేల ఎకరాల స్థలాన్ని చూపినది.

వ్యవసాయంపట్ల బ్రిటిష్ రాజకుటుంబం ఆసక్తి

న్యూఢిల్లీ, జనవరి 24

వ్యవసాయంపట్ల ఆసక్తికి ప్రసిద్ధి చెందినది బ్రిటిష్ రాజకుటుంబం; వారిలో కొందరు స్వయముగా పెద్ద వ్యవసాయదార్లుకూడా.

రెండవ ఎలిజబత్ రాణికి విండ్సర్ కాశిల్, స్కాట్లాండ్‌లోని బాల్మోరల్ భవనమువద్ద వ్యవసాయ క్షేత్రాలున్నయ్. నార్‌ఫోల్క్‌లోని సాండ్రింగ్ హామ్ ఎస్టేట్‌లో ముమ్మరంగా వ్యవసాయము జరుగుతూంటుంది.

సాండ్రింగ్ హామ్ వ్యవసాయ క్షేత్రాలలో రెండు భాగాలు సాండ్రింగ్ హామ్ క్షేత్రములో 1,800 ఎకరాలు సముద్రతీరములోని పుల్బర్టన్ క్షేత్రములో దాదాపు వెయ్యి ఎకరాలు. మిగతా ప్రాంతమంతా అడవి- ఇప్పుడిప్పుడే కొంత భూమిని సాగులోకి తీసుకువస్తున్నారు

విద్యార్థులకు మధ్యాహ్న భోజనవసతి

ఓడాయిగూడెం, జనవరి 24

ఓడాయిగూడెం గ్రామములో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భువనగిరి పంచాయతీసమితి ద్వారా మధ్యాహ్నభోజనము ఏర్పాటు చేయబడినది. మధ్యాహ్నభోజనవతికి శ్రీ వెంకట పాపిరెడ్డి (సమితి అధ్యక్షులు) ప్రారంభోత్సవము జరిపిరి. వీరివెంట డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ నారసింహారెడ్డి విద్యాశాఖ ఇనస్పెక్టరు శ్రీ మల్లారెడ్డి తదితరులు వెళ్లి పాల్గొనిరి. గ్రామప్రజలు విద్యార్థుల కొరకు ధాన్యము ఉచితముగా ఇవ్వటానికి వాగ్దానము చేసిరి.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మానగంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం 4412

హైద్రాబాద్, జనవరి 24

(క్వింటల్ ధరలు)

వానకరాంలు	52-00 54-50
గర్కులు	45-00 48-00
పాలకుర్కులు	52-00 54-00
24 నంబర్లు	62-00 66-50
బంగారుతీగెలు	62-00 66-50
గుజ్జులు	58 00 54-50
గొట్టెలియ్యం	45-00 47-00
కుసుమలియ్యం	58-00 58-50
దొడ్డలియ్యం	50-00 52-50
నెంబర్లు కో.	59-00 53-00
సాంబర్లు	68-00 70-50
కొత్త సాంబర్లు	57-00 61-50
నూకలు	91-00 99-00
వరంగల్ సాం. పా.	72-00 78 50
బన్సి గోధుమలు	52-00 57-00
కుస్మలు	62-50 65-00
కందులు పెద్దవి	87-50 89-00
కందులు చిన్నవి	88 50 87-00
మినుములు	48-00 59-00
సెనగలు	47-00 50-00
తెల్లం కో.	92-00 98 00
పెసర్లు కో.	50-00 58-00
తెల్లజొన్నలు	48-00 46-00
పచ్చ జొన్నలు	80-00 82-50
మిరపకాయలు	80-00 180-00
చనుపు	97-00 104-00
ఉల్లిగడ్డ కో.	15-00 21.50
చింతపండు కో.	45-00 80-00
నల్ల పులువలు	81-00 81-75
తెల్లనువ్వులు	130-00 139-00
నద్దలు	85 00 89-00
పెద్ద కందిపప్పు	58-00 60-00
చిన్న కందిపప్పు	48-00 50-00
సెనగపప్పు	60-00 61-00
పెసరపప్పు	63-00 64-00
మినుపపప్పు	64-00 65-00
ఆముదాలు	63-00 66-00
లంకపిండి	41-00 42-00
ఇలాతిదాన చి॥ 1s	74-00 80-00
యెర్రనువ్వులు	125-00 129-00
యెర్ర కొబ్బర్లు	49-50 51-00
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	80-50 50-50
పల్కునూనె	197-50
ధనియాలు	80 00 105-00
పల్లికాయలు	64-00 67-00
శర్కరిగోధుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 46-00
ఆలుగడ్డ	
పత్తిగింజలు	

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారిచంద్రయ్య సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890.

హైద్రాబాద్, జనవరి 24

బంగారం	140.25
అశోక్ చిపులు	140-50
సవరన్	91-50
వెండి 100తు.	240-0
చిల్లర	2-40

కేశవపురంలో బంజారా కాలనీ

ప్రభుత్వంచే 29 వేలు గ్రాంటు

(స్వ.వి.)

మహబూబ్‌నగర్, జన 24

మహబూబు నగరం తాలూకాలోని కేశవపురంగ్రామంలో బంజారా రాజునగర్ కాలనీకి శ్రీ కె. రామచంద్రారెడ్డి (జిల్లా పరిషద్ అధ్యక్షులు) గత 18 వ తేదీన శంకుస్థాపన చేశారు. ఆదే సందర్భమున అక్కడి బంజారా సమావేశము శ్రీ కె. సిద్దిలింగప్ప (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో శ్రీయుతులు కె. రామచంద్రారెడ్డి కె. సిద్దిలింగప్ప యేగూరు చిన్నప్ప- (ఎం.ఎల్.ఏ.) టి. కిషన్‌సింగ్ (మండల కాంగ్రెసు అధ్యక్షులు) హసన్ మహమ్మదు పహిల్‌వాన్, యస్. చంద్రయ్య (మండలి కాంగ్రెసు అధ్యక్షులు) ప్రసంగించారు. పై కాలనీకి ప్రభుత్వం రు. 29000 గ్రాంటుగా మంజూరు చేసింది.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భములో

యీ నెల 26 ఉదయం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు గాంధీభవన్ ఆవరణలో పతాకాన్ని యెగురవేసి జండావందనము స్వీకరిస్తారు.

వీ తయారీదారులు:
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మాస్యుటికల్ వర్క్స్ లిమిటెడ్ హైదరాబాద్ (ఆంధ్ర)

25 వ వారము

కె. ఆసిఫ్ స్ మొగల్-ఎ-ఆజం

ప్యారెస్ హైద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు : 2-30, 6-15 మరియు 9-45 గం॥

మరియు బొరంగాబాద్, జాల్నా నాందేడ్, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, రాయ్‌చూర్ మరియు మహబూబ్‌నగర్.

(Bahar) —కె మినీ విడుదల.

"నేను అచ్చు తప్పులు వేస్తానసేగా మీరనేది? ..."
కనకదుర్గమ్మను-శునకదుర్గమ్మ
"మగభార్యకు-ఆడశిశువు" అనివేశాను
ఇవి అచ్చు తప్పులు కావని వాదన మరి మీరేమంటారో?

అన్నపూర్ణా వారి :

వెలుగు నీడలు

చూచి మీరే చెప్పండి.

భగవదీయుడు : వెంగళప్ప

దీపక్ 3 ఆటలు : 2-15, 6-00, 9-30 గం॥

ప్యారడైజ్ 2 ఆటలు: 6-00, 9-30

—నవయుగ రిలీజ్.

విజయవంతమైన 4 వ సంయుక్తవారము

ఎ. వి. ఎమ్స్. సాంఘిక చిత్రము

బిందా

(హిందీ)

తా॥ బాలరాజ్ సహాని, పద్మిని, జగ్‌దీప్, డేవిడ్, ఓం ప్రకాష్, మినోముంతాజ్.

ప్రభాత్ - హైద్రాబాద్
ఆటలు: 2-45, 6-15, 9-30.

అలంకార్ - సికింద్రాబాద్.
ఆటలు: 6-15, 9-45.

(Bahar) —కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

రాష్ట్రాల స్థాయిలో ప్రణాళికా సలహా సంఘాలు

ప్రొఫెసర్ సి. ఎన్. వకీల్ సూచన

హైద్రాబాదు, జన 24

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికల పథకాలు అమలు పరిచేందుకు తగిన సలహా లివ్వడానికి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ ఆర్థిక, సాంఘిక విద్యావేత్తలతో కూడిన సలహా సంఘాన్ని నెలకొల్పవలసిందని బొంబాయి విశ్వవిద్యాలయానికిచెందిన ఆర్థిక సాంఘిక శాస్త్రాలను బోధించు విద్యా సంస్థ డైరెక్టరు,యునెస్కో పరిశోధక కేంద్ర పూర్వాధికారి అగు ఆచార్య సి. ఎన్. వకీల్ నిన్న సూచన చేశారు.

మైసూరు ప్రభుత్వం ఆధ్వర్యాన యిక్కడ జ్యూబిలీహాలులో ప్రతి యేడు నిర్వహించబడుతున్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉపన్యాసాల సందర్భంలో నిన్న జరిగిన తొలి సభకు ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య వైద్యశాఖల కార్యదర్శి శ్రీ విఎస్. గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సభలో శ్రీ వకీల్ భారత దేశపు ఆర్థికాభ్యుదయ సోపానాలు అనే అంశంపై యిలా ప్రసంగిస్తూ పరాయి ప్రాతంనుంచి అత్యవసర వస్తువులను తెప్పించుకొనే యిబ్బందిని తగ్గించుకోడానికి వున్న అవకాశాలను వినిగించుకొని సర్దుబాటు చేసుకొంటూ దేశం ఆర్థికంగా అభివృద్ధిచెందడానికి యిటు ప్రభుత్వం అటు ప్రజలు పరస్పరం సహకరించుకోవాలని చెప్పారు.

విశాలమైన దేశం కావటంచేత ఒకే వాతావరణ పరిస్థితులు లేనందువల్లను ప్రతి రాష్ట్రానికి కావలసిన అవసరాలను గుర్తించి టిపై దృష్టిని కేంద్రీకరించుటకు, భారత ప్రభుత్వం రూపొందించి అమలు జరుపదలచిన ఒకే రకపు ప్రణాళిక పథకాలకు సాధ్యం కాకున్నదని ఆయన పేర్కొన్నారు దీని దృష్ట్యా ప్రతి రాష్ట్రంలో ఆ ప్రాంతానికి చెందిన రాష్ట్ర సాయిని ప్రణాళికా సంఘం యేర్పడవలసిన అవసరం కనపడుతున్నది. ఈ సంఘం ఆ వాతావరణానికి, పరిస్థితులకు అవసరాలకుపరిపడే రీతిలో పథకాలను తయారు చేయడానికి వీలుగా సూచనలు చేయగలదని ప్రొఫెసర్ వకీల్ చెప్పారు.

హైద్రాబాదు శాఖ ఎకనమిక్సు యిన్‌స్టిట్యూట్ డైరెక్టరు శ్రీ ఎస్. వి. అయ్యర్ వందన సమర్పణ గావించారు.



9వ సంయుక్త వారం
ప్రగతి ఆర్టు ప్రొడక్షన్స్
మా బాబు
తా: ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి తదితరులు.
రీగల్ ఖైరతాబాద్.
ఆటలు: 6-0, 9-30.
తదుపరి మార్పు:
రాహత్ మహల్
ముషీరాబాద్
26-1-61 నుండి
విజయలక్ష్మి టాకీస్
అమీర్‌పేట్
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.
(Nima)

న్యూయార్కు పత్రి
న్యూయార్కు జనవరి 24
ప్రారంభం 32-15
ముగింపు 32-0
14 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సువారి:
కనకదుర్గ పూజా మహిమ
అమర్ సెలెక్టు
చిల్కలగూడ. బొలారం.
2 వ వారము!
ప్రభాత్ నిజామాబాద్. కృష్ణాటాకీస్ సూర్యాపేట
పూర్ణా రిలీజ్.
(Nima)

రేపు మ॥ సా॥ 2-30 నుండి విడుదల
మహత్తర సందేశములనిచ్చు అసమాన సాంఘిక చిత్రముల నిర్మాతలు మరొక అద్భుత చిత్రమును సమర్పించుచున్నారు.
ఆర్. ఆర్. పిక్చర్స్:
* ఇంటికి దీపం ఇల్లాలే *
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, వి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి.
దర్శకత్వం: వి. ఎస్. రెడ్డి. సంభాషణలు: ఆత్రేయ. సంగీతం: విశ్వనాథం & రామమూర్తి.
సాగర్ అజంతా రామా
హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
—విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M.A forthe Golkonda Publicaiton Ltd forthe Golkonda Printing Press Hyderbad (A. P.)

అమెరికా అధ్యక్ష ఎన్నికగురించి ప్రదర్శనం

వరంగల్లులో రాబర్టు జాఫీ వివరణ

వరంగల్, జన 24

"అమెరికా ప్రెసిడెంటును ప్రజలు ఎన్నుకొంటారు. అందుచేత, ఆయన ఎన్నుకోబడడంలో ఆయన వారికి సన్నిహితుడవుతాడు. ప్రభుత్వంలో వారి ప్రతినిధిగా మిగతావారి కంటె ఆయనే పెద్ద, వారికి ఆయన బాధ్యుడు; వారందరి తరపున మాట్లాడే వ్యక్తి", అని శ్రీ రాబర్టు జి. జాఫీ అన్నారు. హైదరాబాద్‌లోని అమెరికా సంచార గ్రంథాలయాధికారి రాబర్టు జి. జాఫీ.

ఇక్కడ "అమెరికా ప్రెసిడెంటు ఎన్నిక" ప్రదర్శనం ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన ఉపన్యసిస్తూ, చరిత్రలో. నాగరికలో ప్రపంచంలో మిగతా దేశాలకంటె అమెరికా ఇటీవల వచ్చిన దేశం అయినప్పటికీ, రాజకీయంగా చూస్తే అది పరిపక్వత చెందిన దేశమని అన్నారు. వరంగల్ జిల్లా పరిషత్తు ఛైయిర్మన్ శ్రీ వెంకట్రామనర్సయ్య ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు.

"జార్జి వాషింగ్టన్ కాలంనుంచి ఇంతవరకు అమెరికాకు ఎల్లప్పుడు ఎవరో ఒకరు ప్రెసిడెంటుగా ఉంటూనే ఉన్నారు. మరే పెద్ద దేశంలోనైనా ఈ ప్రెసిడెంటు పదవితో పోల్చదగిన పదవి ఇంతకాలముగా అవిచ్ఛిన్నంగా ఉన్నది లేదు.

శ్రీ జాఫీ తమ ఉపన్యాసంలో, రాజకీయ పక్షాల కన్వెన్షన్‌లను గురించి, ప్రయిమరీ ఎన్నికల గురించి, ప్రధాన రాజకీయ పక్షాలు ప్రెసిడెంటు పదవికి తమ అభ్యర్థులను నామినేటు చేయడంగురించి వివరాలు చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు. "1789 నుంచి ఇంతవరకు అమెరికా రాజ్యాంగ చట్టం 22 సార్లు సవరించబడింది. ఈ సవరణలు ఎప్పటికప్పుడు ఆధునిక పరిస్థితుల దృష్ట్యా చేయబడినవి. "అవరోధాలు, ఆనుకూల్యాలు"(చెక్స్ అండ్ బాలెన్సెస్) అనే సూత్రాన్ని అనుసరించి అమెరికా ప్రభుత్వం పనిచేస్తుంది. ఫెడరల్ ప్రభుత్వంలో సమానాధికారాలు, స్వేచ్ఛగల మూడు శాఖలున్నవి. అవి ఇవి, మొదటిది, ప్రెసిడెంటు క్రింద ఉండే కార్య నిర్వాహక శాఖ, సెనేటు, ప్రతినిధుల సభ ఉన్న కాంగ్రెసు రెండవది. ఇది శాసన శాఖ. మూడవది సుప్రీం కోర్టు, ఇది న్యాయశాఖ."

చట్టాలు, చేయటానికి కాంగ్రెసును ఏర్పాటు చేశారనీ, వాటిని అమలు జరపటానికి ప్రెసిడెంటును ఏర్పాటు చేశారనీ, చట్టాలకు వ్యాఖ్యానం చేసి, అవి విధిగా అమలు జరిగే లాగ చేయడానికి సుప్రీం కోర్టును ఏర్పరచారనీ శ్రీ జాఫీ వివరించారు. "వీటిలో ప్రతి శాఖకు సొంత అధికారాలున్నాయి. కాని అదే సమయంలో ఒక శాఖ తన అధికారాలను దుర్వినియోగపరచకుండా అడ్డుపడడానికి మరొక శాఖకు అధికారాలున్నవి" అని శ్రీ జాఫీ చెప్పారు. అమెరికన్ ప్రెసిడెంటు నిర్వర్తించవలసిన వివిధ విధులను శ్రీ జాఫీ పేర్కొని ఇలా అన్నారు. "ఆయన ప్రధాన అధికారి, ప్రధాన కార్యనిర్వాహకుడు, ప్రధాన రాయబారి, సర్వసైన్యాధ్యక్షుడు, ప్రధాన శాసనకర్త.

రాజమండ్రిలో "అమెరికా ప్రెసిడెంటు ఎన్నిక" ప్రదర్శనం

లోక సభ సభ్యులు కల్నల్ డి. ఎస్. రాజు "అమెరికా ప్రెసిడెంటు ఎన్నిక" అనే ప్రదర్శనానికి రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం హాలులో జనవరి 27 శుక్రవారము సాయంత్రం ప్రారంభోత్సవం జరుపుతారు. రాజమండ్రి రోటరీ క్లబ్బు మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం వారు ఈ ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రదర్శనం 28, 29, 30 తేదీ ప్రజలకు తెరచి ఉంచబడుతుంది. 30 పెద్ద సైజు ఫొటోగ్రాఫులతో కూర్చిన ఈ ప్రదర్శనం అమెరికన్ ప్రెసిడెంటుగిరి చరిత్రను, "ప్రజలకోసం, ప్రజలనుండి, ప్రజలు" తమ జాతీయ ప్రభుత్వాన్ని ఎన్నుకోవటంలో అమెరికా పౌరులు చూపే ప్రజల ఆసక్తిని తెలుపుతుంది.

మట్టిపెళ్ళవిరిగిపడి ఆరుగురిమృతి

కలకత్తా, జనవరి 24

ఆసన్‌సోల్‌కు వాయవ్యంగా 25 మైళ్ళ దూరానగల జాంబాద్ కాలరీలో ఒక పెద్దమట్టిపెళ్ళ విరిగిదొర్లుతూ వచ్చి మీద పడిన ప్రమాదంలో ఆరుగురు కార్మికులు చనిపోయారు.

ఆంధ్ర ప్రజాపాలేసదస్సు

విజయవాడ, జనవరి 24

కాకినాడలో ఫిబ్రవరి 5 న ఆంధ్ర ప్రజాపార్టీ సదస్సు జరుగునని పార్టీ సంయుక్త కార్యదర్శులు డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, డా॥ ప్రకాశచంద్రశతపథి ప్రకటిస్తున్నారు.

మందుల కొనుగోలులో అక్రమ పద్ధతులు

వరంగల్ జిల్లాలో అధికారుల నడవడికపై సందేహాలు

(మా విలేఖరి)

వరంగల్, జనవరి 24

వరంగల్లు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు సరిగా జరుగటంలేదనీ యీ మాంద్యమునకు అధికారులలో జాప్యం కాంగ్రెస్ వారిలో మందకొడితనం బ్లాక్ "సమితి అధికారు"లలో దైనందినలోపాలే కారణములనీ తెలుస్తున్నది

రెండవ ప్రణాళిక చివర సంవత్సరంలో చిన్న చిన్న ఆరోగ్య కేంద్రాలకు మందుల సరఫరా క్రింద కేటాయించిన మొత్తాలు దుబారాగాఖర్చు చేయబడుతున్నవి. పశు వైద్యశాల పరికరాల క్రింద పాఠాల ములుగు తాలూకా వైద్యశాలలకు కేటాయించిన కొన్ని వేలరూపాయల పరికరాలు ఇంతవరకు కొనబడలేదు. కాని వీటిని ఒక పావునుండి కొనినట్లు (బిల్లు) రశీదు తీసుకొని ప్రభుత్వమునకు చూపించారట. ఈవిషయం మావిలేఖరికి జిల్లా వెటర్నరీ కార్యాలయం వర్గాలద్వారా తెలిసింది.

జిల్లాలోని అన్నిబ్లాక్ సమితుల అధికార్లకూ- ఆపావువారికీ ఏదో లాలూచీ కూడా ఉన్నట్లు తెలుపబడుతున్నది. మొత్తం బ్లాకు అధికారులు చెండరులను వివిధ పావులనుండి అడగకుండా ఇక్కడనుండే కావలసినమందులను, సామానులను కొనటంవల్ల-ప్రతి సామానుధర మిగతా పావులవాటి కంటే రెండింతలు ఎక్కువ ఉండటం మూలాన ఆలాభాలు పావువారిమధ్య అధికారులమధ్య పంపిణీ అవుతున్నవని అనుమానించే అవకాశాలు ఏర్పడుతున్నాయి.

కాబట్టి ప్రభుత్వంముఖ్యంగా ప్రణాళికా శాఖావారు ఈవిషయంలో తగు చర్యలు గైకొనవలయుననీ మరియు ప్రజలకు అన్నివిధాల సౌకర్యాలు చేకూర్చాలనీ కోరబడుతున్నది.

విద్యాపద్ధతుల్లో సంస్కరణ

కేరళమంత్రి పిటి.ఛాకో అభ్యర్థన

తిరుచూరు, జన 24

దేశంలో పరిస్థితులదృష్ట్యా త్వరిత గతిని మార్పుచెందుతున్న అవసరాల కనుగుణంగా విశ్వవిద్యాలయాల బోధనాపద్ధతులను యేమైనాసవరించడానికి లేక సంస్కరించడానికి దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు ఆలోచించి పరిశీలనలుజరిపి సూచనలివ్వాలని కేరళ ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. టి. ఛాకో నిన్న యిక్కడ కోరారు.

వేలాది పట్టభద్రులను, పరిశోధకులను ఉత్పత్తిచేసినంత మాత్రాన ఇటు ప్రజలకు అటుదేశానికి లాభించేదేమీ లేదని ఆయనఅన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు ముందుచూపితులై కాలంపోకడను గమనిస్తూ దేశానికి సంఘానికి సేవచెయ్యాలని శ్రీ ఛాకో యిక్కడజరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ సలహా యిచ్చారు. కేరళ హోంమంత్రి స్థానిక సెంట్ థామస్ కళాశాల ప్రిన్సిపాల్ రివరెండ్ ఫాదర్ ఇత్తయ్యమాంపిల్లి జయోత్సవాల సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ఛాకో అధ్యక్షత వహిస్తూ ఇంక విద్యావేత్తలుఇతరులు విశ్వవిద్యాలయాల విద్యావిధానాన్ని సంస్కరించవూనుకొంటే, ఆవిద్యనభ్యసించిన పట్టభద్రులు వారిచదువులు సంఘానికి యిక భారంకాకుండా వుండేటట్లు చూడాలని చెప్పారు. ఈ అంశాన్ని విద్యావేత్తలు బాగా ఆలోచించాలి. ఉన్నత విద్యాసంస్థలలో చదువుస్థాయి పడిపోతున్నది. యింకా దిగజారిపోతున్నది. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులకు మనస్సులు పరిక్వం చెందని కారణాన కళాశాల విద్యాస్థాయిని అందుకోలేక పోతున్నారు. ఇది పెద్దసమస్యగా తయారైనందున దీనిని వెంటనే పరిశీలనకు తీసుకోవాలి. విద్యారంగం మీద ప్రయోగాలు జరపాలని కోరటం లేదని కేరళ మంత్రి స్పష్టంచేస్తూ వెనుక యీమాదిరి వ్యవహారాలే విద్యావిషయంలో జరిగాయని దాని వల్ల మంచికన్నా చెడే సంప్రాప్తమైందని అన్నారు. విద్యావిషయంలో యెదురవుతున్న రెండు చిక్కుసమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించే మార్గాన్వేషణకు సమయ మాసన్నమైందని శ్రీ ఛాకో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు కొత్తకళాశాలలు తెరవాలని యింకా కోరుతున్నారనీ దానికి తాను వ్యతిరేకిని కాననీ, ఎన్నింటినైనా ప్రారంభింపచేయడానికి సంసిద్ధుడననీ హామీయిస్తూ విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో విద్యా విధానం సంస్కరించబడాలని అభిలషిస్తున్నట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

తర్వాత కేరళ శాసనసభ్యుడు ఫెన్ ప్రసంగించారు.

నగర వార్తలు

దత్తానగర్ హాట్స్ యూనియన్

దత్తానగర్‌లోని నేషనల్ హాట్సు యూనియన్ సర్వసభ్య సమావేశంలో యీ దిగువ కార్యకర్తలు ఎన్నికయ్యారు: ఎన్. శివశంకర్ (అధ్యక్షుడు),బాబూసాబ్,(ఉపాధ్యక్షుడు), ఎం. శంకర్ (కార్యదర్శి), కె.శంకరరావు (ఆర్గనైజర్), మరి 7 గురు కార్యవర్గ సభ్యులు. శ్రీ ఎస్. ఎం. జిలాని (మునిసిపల్ కౌన్సిలర్) సలహాదారుగా ఉంటారు.

దేశ రాజకీయాలలో సర్వోదయ కార్యకర్తల సంబంధం

అవసరమని ఒక కార్యకర్త దృక్పథం

హైద్రాబాద్, జన 24

సర్వోదయఆశయాన్ని సుసాధ్యం చేయగల రాజకీయ కార్యాచరణ విధానమును రూపొందించి అందించవలసిందిగా ప్రదేశ్ సర్వోదయమండలి సభ్యుడు శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి భారత సర్వ సేవా సంఘమునకు ప్రాంతీయ సర్వోదయ మండలులకు విజ్ఞప్తి పత్రాలను పంపారు. ఈ సమస్యను ఏప్రిల్‌లో జరుగనున్న అఖిల భారత సర్వోదయ మహాసభలో దీర్ఘదృష్టితో చర్చించి తగు కార్యాచరణ విధానమునురూపొందించి సర్వోదయ ఆశయసిద్ధికిరాజకీయవేదికనుఏర్పాటు గావించాలని ఆయన కోరారు.

సర్వోదయ ఆశయాన్ని సుసాధ్యం చేయగల రాజకీయకార్యాచరణవిధానాన్ని, సర్వ సేవా సంఘము, సర్వోదయ కార్యకర్తలకు 1962 సాధారణ ఎన్నికల దృష్ట్యా వెంటనే అందించవలసి వుంటుందనీ ఇదిసాధ్యమయితేనే భారత ప్రజాస్వామ్యం సుదృఢము కాగలదనీ ఆయన భావించారు.

సర్వోదయం ఉన్నతాదర్శవంతమైన పథమని, విజ్ఞానవేత్తలు, రాజకీయవేత్తలు అంగీకరించిననూ దానిని సాధ్యము చేయగల రాజకీయాచరణ విధానమును సర్వసేవాసంఘంరూపొందించనందున రోజురోజుకివిజ్ఞాన వేత్తలలోను, రాజకీయవేత్తల్లోను, సామాన్య ప్రజలలోనూ సర్వోదయకార్యక్రమాలపై విశ్వాసము సడలిపోవుట యేకాక ప్రణాళికాబద్ధమైనట్టియు, చట్టబద్ధమైనట్టియునైన దేశహిత కార్యక్రమ నిర్వహణాలకు సర్వోదయకార్యకర్తలు అనర్హులని తేల్చివేశారు.

సర్వోదయ కార్యకర్తలు జాతికి జీవగర్రలనియు ఉత్కృష్టమైన గాంధేయ పథములో చక్కటి రాజకీయ పరిజ్ఞానముగలిగినపరిపాలనాదక్షులను తయారు గావించి శోషణరహితసమాజమును స్థాపించుటలో పురోగాములు కాగలరని భారతజాతిఆశించింది. కాని కేవలం శాసనరహిత నినాదములనిస్తూ కూర్చోమని ఆశించలేదు. ఇప్పటికా అనిశ్చిత విధానములచేతను, కార్య నిర్వాహకుల నియంతృత్వ ధోరణుల చేతను సర్వోదయ కార్యక్రమాలు కుంటుపడిపోయి ప్రజాదరణ కాని, మన్నన కాని పొందలేదు అని శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి తన విజ్ఞప్తిప్రకటనలో ప్రస్తావించారు.

అందుకై దేశ రాజకీయ వ్యవహారములలో సర్వోదయ కార్యకర్తలు ప్రత్యక్ష సంబంధబాంధవ్యములు కలిగియుండాలని ఆయన భావిస్తున్నారు. అట్టి సంబంధము కలిగియుంటూముందాగత రాజకీయములు ప్రణాళికాబద్ధముగా పరిష్కరించగలిగిననాడే సర్వోదయ ఆశయసిద్ధికి పునాదు లేర్పడగలవు. అందుకొరకై కార్యకర్తలు పార్టీ,ప్రణాళికలవల్ల దేశానికి కలుగనున్న అనర్థకమును తెలియజేస్తూసర్వోదయ ప్రణాళికలతో ప్రజల ముందు నిలిచి సమస్యా పరిష్కారమునకు శాసనసభలద్వారా శోషణ రహిత శాసనమును నిర్మించగలిగినపుడే సర్వోదయ కార్యక్రమాలకు శాస్త్రీయపద్ధతి ఏర్పడి ప్రజా మన్నన కలుగుతుందని శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆనాడే భారత ప్రధాని మొత్తము పార్లమెంటుద్వారాను రాష్ట్రముఖ్యమంత్రి మొత్తము శాసన సభతోను ఎన్నుకోబడి పక్షముతాతీత ప్రజాస్వామికమును నెలకొల్పగలరనీ ఆయా వర్గాల ప్రాతినిధ్యముతో మంత్రిమండలిని ఏర్పాటు గావించుటయు, అప్పుడప్పుడు అభిప్రాయ భేదములు కలిగినను పరస్పరచర్చలద్వారా భేదాలను అంతమొందించుకొని దేశహిత కార్యక్రమాలను కొనసాగించ గలదనీ శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి భావించారు.

ఎలిజబత్ రాణి నివాస భవనాలు

విదేశ పర్యటనకు వెళ్ళినప్పుడు ఈ కింది అయిదు రాజభవనాలలో దేనిలోనో ఒకదానిలో ఉంటారు ఎలిజబత్ రాణి అలి-లండన్‌లోని బకింగ్‌హాం రాజభవనం, లండన్‌కు 21 మైళ్ళల్లోని విండ్సర్ కాజిల్, లండన్‌కు వంద మైళ్ళలోని సాండ్రింగ్ హాం భవనం, స్కాట్లాండ్‌లోని బాల్మోరల్ భవనం, ఎడింబరోలోని హోలీ రూడ్ హౌస్

బకింగ్ హాం భవనం విండ్సర్ కాజిల్, హోలీ రూడ్ హౌస్ ప్రభుత్వ ఆస్తులు అంటే రాణి అధికారనివాస భవనాలు. బాల్మోరల్ కాజిల్, సాండ్రింగ్ హాం భవనం రాణి సొంత ఆస్థులు. ఇప్పుడు రాణి ఉండడం లేదు కానీ ఇంకా చాలా రాజ భవనాలున్నయి వీటిలో రాణి బంధువులవంటి వారుంటూంటారు.

ఉదాహరణకు కెన్సింగ్టన్ రాజభవనాన్ని తీసుకుందాం దీని లో మార్గరెట్ రాకుమారి, డచెస్ ఆఫ్ కెంట్ ఆలిస్ రాకుమారి, డేచెస్ ఆఫ్ గ్లాస్టర్ ఆల్లోన్‌ల లండన్ నివాసాలున్నయి.

రాణి మాత ఎలిజబత్ రాణి క్లారెన్స్ భవనంలో ఉంటారు.

బకింగ్ హామ్ రాజభవనం - రాణి ఎక్కువగా నివాసముండి పని చేసే భవనం. బకింగ్‌హాం రాజభవనం-బ్రిటన్ అంతటిలోనూ పెద్దది. దాదాపు 600 గదులున్నయి. నాలుగవ జార్జి రాజుకోసం నాష్ నిర్మించాడు. 18 సంవత్సరాల వయస్సులో విక్టోరియా మహారాణి ఈ భవనంలో నివాసం ప్రారంభించారు. చక్కగా అలంకరించిన గదులు చాలా ఉన్నయి విందుప్రదానాలవంటివి జరిగే ప్రత్యేక గదులున్నయి.

ప్రభుత్వ మందిరాలన్నింటిలో పెద్దది బాల్ రూం. పొడవు 128 అడుగులు-వెడల్పు 61 అడుగులు ఎత్తు 45 అడుగులు 1911 భారతదేశ దర్బారులో వాడిన బంగారు జలతారు షామియానా ఇక్కడే ఉన్నది.

భవనంలో ఉత్తరంవైపున రాణి సొంత, చిన్న గదులున్నయ్.

లండన్ చూసేందుకు వెళ్ళేవారందరికీ బకింగ్‌హామ్ భవనం తూర్పు భాగం కనిపిస్తుంది. ఈ భాగాన్ని నిర్మించి యాభై సంవత్సరాలైనా కాలేదు. ఈ భవనంచుట్టూ ఉన్న తోటలలో రాణి విందులు జరుగుతూంటయ్.

విండ్సర్ కాజిల్ - థేమ్సు నది ఒడ్డున ఉన్నది విండ్సర్.

కాజిల్, ప్రపంచ మంతటిలో అందాలు చిమ్మే భవనం అన్నారు ఈ భవనం గురించి సామ్యూల్ పిపిస్.

యుద్ధంరోజులలో ఈ భవనంలోనే ఉండేవారు. ఎలిజబత్ రాణి- ఇప్పుడు వారాంతాన వెళ్ళుతూంటారు. భవనం చుట్టూ అందమైన పార్కు.

పల్లె ప్రాంతంలో ఉన్నది సాండ్రింగ్ హామ్ భవనం. చుట్టూ వ్యవసాయ భూములూ- అడవి. వేసవి రాకుమారుడుగా ఉన్నప్పుడు ఏడవ ఎడ్వర్డు రాజుకోసం కొన్నారు.

సంప్రదాయంగా రాజ కుటుంబం క్రిస్మస్ పండుగ సాండ్రింగ్ హామ్ భవనంలో గడుపుతారు. పెద్ద గ్రంథాలయం ఉన్నది. అక్కడినుంచే కామన్వెల్తు దేశాలకు క్రిస్మస్ సందేశం ఇస్తారు రాణి.

సంవత్సరంలో ఎక్కువ కాలం వాల్మోరల్ కాజిలో విశ్రాంతి తీసుకుంటారు రాణి- అప్పుడుకూడా ప్రభుత్వ వ్యవహారాలు నిర్వర్తించవలసే ఉంటుందనుకోండి.

స్కాట్లాండ్ ఈశాన్య భాగంలో ఉన్నది బాల్మోరల్ కాజిల్. చేరువలో నది- డీసైడ్. వేసవిలో చాలా మంది విశ్రాంతికి వెళ్ళుతూంటారు. ఆ ప్రాంతానికి. ఆదివారం-ఆదివారం- అక్కడఉండే రోజులలో- క్రాలె చర్చికి వెళ్ళుతూంటారు. రాణి, ఆమెను చూసేందుకు చర్చి దగ్గర చాలామంది చేరుతూంటారు.అయినా కోట వెనుక కొండలూ- లోయల మధ్య కొన్ని మైళ్ళ పర్యంతం ప్రశాంతంగా ఉంటుంది. రాణి- ఆమెకుటుంబమూ హాయిగా విహారు చేసే వీలుంటుంది.

డీసైడ్‌లోనిఈ ప్రశాంతప్రదేశాన్ని విక్టోరియా మహారాణి కనిపెటి ఈ భవనాన్ని కట్టించారు. ఆధునికులకు బాల్మోరల్ కోట అంత అందంగా కనపించకపోవచ్చు. మనోజ్ఞమయిన, ఆహ్లాదం కలిగించే సుందరప్రకృతిపరిసరాలతో ఉన్న ఈకోట అంటే రాణికి ఆమె కుటుంబానికి చాలా యిష్టము. ఆ ప్రకృతి దృశ్యాలలోనే ఉన్నది అసలయిన అందము.



జాదవ్‌పూర్ సెంట్రల్ ఇన్‌లాండ్ ఫిషరీస్ రిసెర్చి కేంద్రము (కలకత్తా సమీపములోవిరి) లో నిపుణులు చేపల జీవన పద్ధతులను వాటి పెంపకపు విధానాలను గురించి పరిశోధనలు జరుపుతున్నారు.

మాస్కోలో భారత రిపబ్లిక్ దినోత్సవాలు

ఇండో సోవియటు మిత్రత్వ సంఘ ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, జనవరి 24

భారత రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో మాస్కోలోని వసతిగృహంలో నిన్న సాయంత్రం ఇండోసోవియట్ మిత్రత్వసంఘం ఉత్సవకార్యక్రమాన్ని నిర్వహించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

భారతరాయబారి శ్రీ కె.పి.ఎస్. మీనన్ తదితర దౌత్యకార్యాలయాధికారులు కార్యక్రమానికి హాజరైనారని, ఒక సోవియట్ విద్యార్థి అతిథులను హిందీలో అభినందించి అక్కడి భారత విద్యార్థులకు విద్యాసంస్థ అందచేసిన శుభాకాంక్షలను చదివాడు. భారతదేశాన్నిగురించి మంచిమాటలు చెప్పిన సోవియట్ విద్యార్థులకు శ్రీ మీనన్ కృతజ్ఞతలు చెప్పారని పైప్రకటన పేర్కొనబడింది.

అఖిల భారత కుటుంబ నియంత్రణ సభలు

హైద్రాబాద్, జన 24

ఈనెల 29 నుండి ఫిబ్రవరి 3వరకు పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లి హాలులో నాల్గవ అఖిల భారత కుటుంబ నియంత్రణ సభలు జరుగుతవి.

కంచర వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం

ఆదిలాబాద్, జనవరి 24

వాణిజ్య పరిశ్రమల శాఖసీనియర్ సూపర్నెంటు శ్రీ టి. వి. శర్మ అధ్యక్షతన యిక్కడ కంచర, వడ్రంగుల పారిశ్రామిక సహకార సంఘం యిటీవల నెలకొల్పబడింది. ఈ సంస్థను ప్రారంభించే సమయంలో శ్రీ శర్మ కార్యవర్గ సభ్యులకు సంఘం చేయవలసిన కృషిని వివరించారు.

11 వ వారము
అంజలి పిక్చర్స్
ఋణానుబంధం
రహత్ మహల్
ముషీరాబాద్.
ఆటలు: 6-00, 9-30.
—ఈస్టుఇండియా విడుదల
Trupix.

శ్రీలకు ఆహ్వానము
మీదిగాని, మీ బంధువులదిగాని లేక మీకు ప్రియమైన వారి ఫొటోతో కూడిన అందమైన 1961 క్యాలెండరును అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము లోని
మా స్టాలు లో ప్రతి ఒక
ఐన్ ఫెన్ ఫోన్
గ్రైప్ వాటరునుకొనిన పొందగలరు. [A. A.]

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)
టెండర్ నోటీసు

నెం. 4ఎ/TP 3/60-61 తేది. 19-1-1961

ఆంధ్రప్రదేశ్ యొక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టు, రిజిస్టర్డ్ (AORB) క్లాస్ కంటాక్టర్లు కేంద్రప్రభుత్వం లేక ఇతర రాష్ట్ర ప్రభుత్వముల కంటాక్టర్ల నుండి 4-2-61 వ తేదీ సాయంత్రం వాల్లు గంటలలోగా నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకా విజయపురి సౌత్ నాగార్జునసాగర్ డామ్ యొక్క డామ్ DN 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి ఈదిగువపనులకై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సాయంత్రం 4-15 నిమిషాలకు పరిశీలింపబడగలవు

పై ఇంజనీర్ కార్యాలయం నుండి ఒక్కొక్క సెట్టుకు రు. 5-10 చొప్పున చెల్లించి 25-1-61 నుండి 3-2-61 వరకు ఆఫీసు వేళ్లలో టెండర్ షెడ్యూళ్లు ఇతర డాక్యుమెంట్లను పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	ఎర్నెస్ట్ మని	పూర్తిచేయవలసిన కాలం	కాంట్రాక్టు స్వభావం
1	2	3	4	5
1. ఇఎల్ +855.00 వరకు సి.హెచ్. 126.175 నుండి సి.హెచ్ 126.70 వరకు డామ్ పునాదులను ఇంకా త్రవ్వుట.	1610/-	రు. రెండు నెలలు	కె-2

ఎ. ఆర్. చెల్లాని
సూపరింటెండెంట్ ఇంజనీర్
కన్‌స్ట్రక్షన్ 1.
నాగార్జునసాగర్ డామ్.

రేపు మధ్యాహ్నం 12-0 నుండి విడుదల
రాధికా చిత్రా వారి
తూ నహీ ఔర్ సహీ
తా: ప్రదీప్‌కుమార్, కుమ్‌కుమ్, నిషి, మినోముంతాజ్, హెలెన్, షకీల్ నుమాని.
దిల్ షాద్ హైదరాబాద్ జనవరి 26 నుండి 29 వరకు 4 ఆటలు: 12-0, 3-15, 6-15 మరియు 9-30.
మినర్వా సికింద్రాబాద్ జనవరి 26 నుండి 29 వరకు 3 ఆటలు: 3-15, 6-15, మరియు 9-30.
(Nima) —దిల్ షాద్ విడుదల.